

నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 1, ఏప్రిల్ 2024 | 16 పేజీలు




**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 39

సహర్
ఉ॥ 04 : 52

## ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

- 370 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో 5లక్షల మె ట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం
- ఒక కోటి గోనె సంచులు సిద్ధం
- క్వింటా ఏగ్రేడ్‌కు రూ.2203/-లు, సాధారణ రూ.2183/-లు
- కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్ హరిచందన



16లో...



# రైతుల పక్షాన పోరాడుతాం

- ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదు
- ఉధృతమవుతున్న తాగునీటి సమస్య
- నీటిని, విద్యుత్తును వాడుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- రైతు కన్నీరు పెడుతుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి
- ప్రతీ ఎకరాకు రూ.25,000 నష్ట పరిహారం చెల్లించాలి
- గడిచిన వంద రోజుల్లో 200 మంది ఆత్మహత్య
- 15లక్షల ఎకరాల్లో ఎండిన వరి
- ప్రభుత్వ అసమర్థతే ఈ దుస్థితికి కారణం
- దేవాదుల నీళ్ళు ఎందుకు పంప్ చేయలేదు
- కాంగ్రెస్ సర్కారుపై కేసీఆర్ ఆగ్రహం
- సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించిన మాజీ సీఎం





ప్రభాతవార్త, సూర్యాపేట గుండాల : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసిందని. రైతు బంధు ఇవ్వకపోగా యాసంగికి సాగునీరు ఇస్తామని నమ్మ పలికిందని, దీంతో రైతులంతా సాగర్ నీటిపై కొండంత ఆశలు పెట్టుకుని యాసంగిలో వరి సాగు చేశారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తీవ్ర వర్షాభావం పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయం మార్గాలను చూపించడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ఫలితంగా 15లక్షల ఎకరాల్లో యాసంగి వరిపైర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది వానాకాలం యాసంగిలో రెండు సీజన్‌లలో ఆశించిన స్థాయిలో వరి దిగుబడి రాకపోవడంతో రైతులు అప్పులపాలై ఆత్మ హత్యలకు కూడా పాల్పడుతున్నారన్నారు.. రైతుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరు సాగిస్తామని రైతుల పక్షాన నిలబడి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మధ్యపేజీలో...

## ఎండిన పంటపొలాలను పరిశీలించిన కేసీఆర్

- ఎండిన వరిపైర్లను పరిశీలిస్తే దుఃఖం వస్తుంది
- రైతుల సమస్యలు పట్టని ప్రభుత్వం

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదు. ప్రజల అవసరాలను పక్కకు పెట్టి పరిపాలన కొనసాగిస్తున్నారు. నాలుగు మాసాల కాలంలో రైతులకు ఒరగపెట్టింది ఏమీ లేదు. కరువు సమస్య నెలకొంది. ఒక వైపు ప్రజలు, మరోవైపు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ఎండిన వరిపైర్లను పరిశీలిస్తే దుఃఖం వస్తుంది.



2లో...

## నమ్మించి నట్టేటా ముంచారు..

- తలాపున నీళ్ళు ఉన్నా వదలని ఇరిగేషన్ అధికారులు
- నిట్టనిలువునా ఎండిపోయిన పంటపొలాలు
- కేసీఆర్ ముందు బోరున విలపించిన అన్నదాతలు

గుండాల, ప్రభాతవార్త : తలాపునే సాగు నీరు నిల్వ ఉన్నా... అధికారుల అలసత్వంతో నేతల నిర్లక్ష్యంతో సాగునీటిని విడుదల చేయకపోవడంతో చేతికి అందివచ్చిన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయని గుండాల మండలం మరిపడగ గ్రామ రైతులు కేసీఆర్ ముందు బోరున విలపించారు. రేపో... మాపో చేతికి అందాల్సిన పంటలు ఇరిగేషన్ అధికారుల పుణ్యమా అంటూ తమ పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడని పలువురు రైతులు కన్నీరు, మున్నీరుగా విలపించారు.

2లో...



## రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

తుంగతుర్తి, మార్చి 31 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. దేశానికి పట్టేడన్న పట్టే అన్నదాతకు అండగా నిలిచేందుకు నడుం బిగించారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రైతన్నకు బాసటగా నిలిచేందుకు కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు కేసీఆర్ నేరుగా రైతుల వద్దకే వచ్చారు. 2వ పేజీలో...

ప్రభుత్వంపై పోరాడి ఎకరాకు 25వేల నష్టపరిహారం ఇప్పిస్తా

రైతులకు భరోసా కల్పించిన మాజీ సీఎం కేసీఆర్

## ఎండిన పంటపొలాలను పరిశీలించిన కేసిఆర్

మొదటి పేజీ తరువాయి





రైతుల బాధలు వర్ణణాతీతం. నిత్యం రైతాంగం సమస్యలతో సతమతమవుతుంది. అయినప్పటికి రైతుల సమస్యలను పరిష్కరించడంలో జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి మండలాల్లో ఎండిన వరిపైర్లను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామంలో, తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామాల్లో ఎస్.ఆర్.ఎస్పీ ఆయకట్టు కింద ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల ఇబ్బందులను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అకాల వర్షాలతో ఈదురు గాలులకు పంట నష్టం జరగగా ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టంపై సర్వే చేస్తున్నామని అంటున్నారే తప్ప ఎక్కడ రూపాయి నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో కరువు ఛాయలు నెలకొన్నాయని అన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మిగులు విద్యుత్ ఉండగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే తిరిగి సమస్యను తీసుకొచ్చిందని అన్నారు. విపరీతంగా మోటార్లు కాలిపోవడం, నాగార్జున సాగర్ డ్యాంలో 13, 14 టీఎంసీ నీరు ఉన్నప్పటికి సక్రమంగా సరఫరా చేయడంలో విఫలమైందని అన్నారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉండడానికి ఒకప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని కేసిఆర్ అన్నారు. సదరు లోపాల కారణంగా సక్రమంగా నీరు సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఈ వేసవిలో ప్రజలు సాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొక తప్పదన్నారు. తిరిగి వర్షాలు పడేంత వరకు ప్రజలు, రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. ఎండిన వరిపైర్లను పరిశీలించిన అనంతరం రైతులతో ముచ్చటించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో పోరాడి పరిహారం అందించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## సమ్మించి సట్టేటా ముంచారు



మొదటి పేజీ తరువాయి

వందల కోట్లతో రిజర్వాయర్ నిర్మించినప్పటికి సాగునీరు రాకుండా అడ్డగోలుగా దోచుకున్న సంబంధిత అధికారులు చేతులు ఎత్తేయడంతో చేతికి రావాల్సిన పంటలు బీటలు బారాయి. దొరికిన చోటెల్లో అప్పులు చేసి తమ పంటలను సేద్యం చేశామని ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ అప్పులు చేర్చి తీర్చాలో దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నామని గుండాల మండలంలోని వెల్మజాల, అనంతారం, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల రైతులు కేసిఆర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మరిపడగ రెవెన్యూ శివారు సమీపంలో ధరవత్‌తండాలో ఒక రైతు లక్షల రూపాయలు ధారపోసి ఐదు బోర్లు వేసినా చెమట చుక్క రాక చేతికి అందివచ్చిన పంటలు నిట్ట నిలువునా ఎండిపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిన కనికరం చూపే నాధుడే కరువవ్వడంతో పాటు ఎండిపోతున్న పంటలకు సాగునీరు ఇవ్వాల్సిన అదికారులు చేతులు దులుపుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆపన్నహస్తం అందేలా తమరు చొరవ చూపకపోతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొందని పలు రైతు కుటుంబాలు మాజీ ముఖ్యమంత్రి ముందు గోడు వెల్లబుచ్చుకున్నారు. గుండాల మండలానికి సాగునీటిని విడుదల చేయకపోవడంతో పంట పొలాలు నిట్టనిలువునా ఎండిపోయాయని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.ఖలీల్, మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డిలు, మాజీ ముఖ్యమంత్రికి వివరించారు.







## రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మొదటి పేజీ తరువాయి





ఇందులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి, మొండికుంటతండా గ్రామానికి చేరుకుని అక్కడ ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. మొండికుంట తండాలో పంట ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన దయ్యాల వెంకటనారాయణ, అంగోతు సాలమ్మ, సురేష్, అంగోతు వెంకన ్న రైతులను పరామర్శించి దు:ఖంలో ఉన ్న రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

### రైతులు ధైర్యంగా ఉండాలి......

మరోవైపు ఎండిన పంటలను పరిశీలించే రైతన్నల కన్నీళ్లను తుడిచి ధైర్యాన్ని నింపారు. ధారావత్ సోమ్లానాయక్, బుజ్జిలు 15ఎకరాలు వరి సాగు చేయగా అందులో కేవలం మూడు ఎకరాలు మాత్రమే చేతికి రాగా మిగతా 12 ఎకరాలు మూడు బోర్లు ఉన్న చుక్క నీరు లేక పంటను కోల్పోయిన రైతులు కేసీఆర్ ముందు తమ గోడు వెల్లబోసుకున్నారు. అనంతరం దారావత్ సురేష్ అనే కౌలు రైతుకు నాలుగు ఎకరాలు ఉండగా మిగతా 6 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశారు. అందులో ఎనిమిది ఎకరాలు ఎండిపోగా అప్పుల పాలు అయ్యానని కేసీఆర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారితో కేసీఆర్ మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఉండాలని పోరాడి మన నీళ్లను మనం సాధించుకుందామని, 24గంటల నాణ్యమైన కరెంటు, రైతు రుణమాఫీ, రైతుబంధుపై పోరాడి సాధించుకుందామని భరోసా కల్పించారు.

### రైతుల ఆవేదనలో చలించిన కేసీఆర్.....

మొండికుంట తండాకు చెందిన రైతులతో ఎండిన పంట పొలంలోనే నిలబడి మాట్లాడారు. వారి కష్టాలను సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన పంటను కేసీఆర్ చేతికి అందించి రైతులు రోదించారు. అంగోతు హర్జ తనకున్న 11ఎకరాలు పూర్తిగా నష్టపోవడంతో కేసిఆర్ వద్ద ఆవేదన వెళ్లగక్కారు, మీ హాయంలో పదేళ్ల కాలంలో బంగారం ఓలే బతికినం. మా జీవితాలు ఇట్లయితాయని ఎన్నడూ అనుకోలే. మీరు ముఖ్యమంత్రిగా ఉన్న చక్కదనాల కాలాన్ని చేతులారా కాలదనుకున్నట్ట యింది. ఎప్పటోలే కాల్వ నీళ్లు వస్తాయని ఆశపడడం కాంగ్రెస్ పార్టీ వచ్చి కరువు తెచ్చే....ఏమి చేయాలే ఎట్ల బతకాలే. మీరు ఉన్నప్పుడు ఉన్నోడికే కాదు పేదోడికి కూడా పంట పండింది. ఇప్పుడు కాంగ్రెస్ తెచ్చిన కరువుతో ఇప్పుడు ఇట్లా పంట ఎండిపోయిందని కేసీఆర్‌ని పట్టుకుని విలపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ రైతులను అక్కున చేర్చుకుని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్‌కుమార్, కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఎస్‌కె రజాక్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్యతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

ః డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:** లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమీషన్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హాలియాలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి, ఆయన వారసుడు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు మేదావులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన జీవోను అందరికి ఆన్‌లైన్ విధానంలో అందుబాటుల ఉండేలా, ఆన్‌లైన్ విధానంలో ఆర్‌టీఐ ధరకాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఏం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినంద నీయమన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం, రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నా యి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ విజన్‌ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలిచిచే బాధ్యత తీసుకోవాలన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణమన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి , ఆధారపడి ఉందని దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని కోరారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, అదిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరూ కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేదావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేమని, కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుందన్నారు. నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కోటగిరి దైవాదినం, బైరు సైదులుగౌడ్, కూరాకుల రవి, చిత్రం శ్రీనివాస్, గండమల్ల జయంత్, శోభన్‌బాబు, అనంత్‌ప్రకాష్, అబ్బర్, కర్నెకుంట రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## మృతుని చెల్లికి తీవ్ర గాయాలు



**దేవరకొండ, మార్చి 31, ప్రభాతవార్త:** దేవరకొండ మండలం మైనంపల్లి బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం 7.30 ని.లకు సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చందంపేట మండలం బొల్లారం గ్రామానికి చెందిన నేనావత్ అశోక్ (20) అనే యువకుడు మృతి చెందగా, మృతుని చెల్లెలు మౌనికకు తీవ్ర గాయాలయ్యాయి. సిఐ నరసింహులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ నుండి చందంపేట మండలం బొల్లారం గ్రామానికి అశోక్ చెల్లెలితో కలిసి టిఎస్ 05 ఎఫ్ఏ2636 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మైనంపల్లి బ్రిడ్జి వద్ద డిండి వైపు నుండి టిఎస్ 34 టిబి 1746 నెంబర్ గల ఆటో అతివేగంగా దేవరకొండ వైపు ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు నేనావత్ అశోక్ తలకు బలమైన గాయం కాగా చెల్లెలు మౌనికకు తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అశోక్ పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అశోక్ ఆదివారం మృతి చెందాడు, మృతుని అన్న నేనావత్ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం నాల్గవ వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**గుర్రంపోడ్, మార్చి 31, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నియోజకవర్గం, గుర్రంపోడ్ మండలం ఆరెగూడెం (లక్ష్మీదేవిగూడెం)లో శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం నాల్గవ వార్షికోత్సవం ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో చివరి రోజున ఆంజనేయ స్వామికి సింధూరాభిషేకం, పట్టువస్త్రాలు సమర్పించిన గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు బుసిరెడ్డి పాండురంగారెడ్డి నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, దైద నాగేశ్వర్ రెడ్డి, మారం రామిరెడ్డి, దైద మోహన్‌రెడ్డి, చింత రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, చింతారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మామిడి గిరి, దైద మధుసూదన్ రెడ్డి, బండిమీది రమేష్, దైద రమణారెడ్డి, దైద చంద్రశేఖర్‌రెడ్డి, దైద రవీందర్‌రెడ్డి, కుందూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మెత్తల సురేందర్‌రెడ్డి, దైద సునీల్‌రెడ్డి, పోలె



చిరంజీవి, చింతారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతారెడ్డి జయేందర్‌రెడ్డి, దైద పవన్‌రెడ్డి, చింతారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, చింతారెడ్డి నరేందర్ రెడ్డి, షేక్ ముస్తాఫ, కున్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి, వంగాల భాస్కర్‌రెడ్డి, కోటి, అనిల్ రామకృష్ణారెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్‌కు ఘన సత్కారం

చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త



గ్రంథాలయం వల్ల సమాజానికి ఎంతో ఉపయోగం ఉందని తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారం గ్రహీత గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్‌లోని చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్ జ్యోతిష్య కార్యాలయంలో అందోజు నాగభూషణము అధ్యక్షతన గ్రంథాలయాలు ఉపయోగాలు కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌ను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పరిశోధకులు కూరేళ్ల నర్సింహాచారి, ఐలయ్య, పోలోజు రాజు, వెంకటాచారి, ఐలయ్య, పోలోజు రాజు, వెంకటాచారి, పంతంగి మధు, గోపికృష్ణ, శ్రీశైలం, అక్షయ, ఉమారాణి, హరినాధ్, శంకరాచారి తదితరులున్నారు.

# మత్స్య సొసైటీ ఏర్పాటుకు గ్రామ మత్స్యకారుల ఏకగ్రీవ తీర్మానం

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన ముదిరాజ్ మత్స్య కారులు ఆదివారం సమావేశమై ముదిరాజ్ మత్స్యకారుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో భువనగిరి జిల్లాలోని వేరువేరు మండలాలకు చెందిన ఊర్లల్లోని చెరువులను కలుపుతూ ఏర్పాటు చేసిన భువనగిరి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో ఈ గూడూరు గ్రామానికి చెందిన చెరువు కూడా ఉందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన గ్రామ పంచాయతీలోని చెరువులు, కుంటలను కలుపి నూతన మత్స్య సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉండటంతో ఈ ఊరి మత్స్యకార కుటుంబాలు తమకు ప్రత్యేక సొసైటీ కావాలని ఎన్నో ఏళ్ల నుంచి కొరుతున్నారు. ఈ విషయంపై జిల్లా మత్స్య శాఖ అధికారులు సత్వరమే గూడూరు మత్స్య పారిశ్రామిక సంఘంను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న బువనగిరి మత్స్య సొసైటీ పాలకమండలి స్పందించి ఇట్టి ఊర చెరువుకు మత్స్య సొసైటీ ఏర్పాటు సహకరించి నో-ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా గూడూరులోని పోచమ్మ దేవాలయంట ముదిరాజ్ మత్స్యకార కులంలోని కుటుంబాల సమావేశమై ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ కార క్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల అశోక్, టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిట్టబోయిన రమేష్, తుపాకి మహేష్, ఆంకర్ల శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్, తుపాకి రాజు, శేఖర్, కుషంగుల దశరథ, రాములు, భాస్కర్, పెంటయ్య, శ్రీను, పాండు, బాలరాజు, చిన్న శ్రీనివాస్, పెంటయ్య, రాజేశ్వరీ, సుజాత, రజిత, వరలక్ష్మీ, సువర్ణ, రాములమ్మ, లక్ష్మీ, కవిత, బాలమణి, మాధవి, పుష్ప, జంగమ్మ, స్వప్న తదితరులున్నారు.

# అన్యాక్రాంతమైతున్న భూదాన్ భూములను రక్షించాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 ప్రభాతవార్త




అన్యాక్రాంతమౌతున్న భూదాన భూములను రోజించాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సర్వోదయ మండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతం అవుతున్న భూదాన్ భూముల రక్షణకు వెంటనే తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గాంధీ భవన్‌లో ఉంటూ అక్కడే ఆంధ్రప్రదేశ్ భూదాన్ బోర్డు పేరుతో ఆఫీసు పెట్టి ఇప్పటికీ పాత తేదీలల్లో తెలంగాణ, ఆంధ్ర ప్రాంత ప్రజలకు ప్రోసీడింగ్స్ ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న గున్నా రాజేందర్‌రెడ్డిపై సిఐడి కేసు నమోదైన స్టేతో తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. ఇప్పటికీ నేనే అధ్యక్షుడినని చలామణి అవుతున్నాడని, గాంధీ భవన్ నుంచి తరిమివేయాలన్నారు. అనంతరం సర్వోదశ మండలి జిల్లా కన్వీనర్‌గా ఆంబోతు రఘుపతి నాయక్, కో-కన్వీనర్‌గా గడ్డం యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏపూరి సతీష్, రెడియా నాయక్, పాండు, మోత్యా, సక్రి, నరేష్, శ్రీను తదితరులున్నారు.

# 30 ఏళ్ల తర్వాత కుటుంబికుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన చింతల రామచంద్రారెడ్డి-రాధమ్మ దంపతుల కుటుంబికులు 30 ఏళ్ల తర్వాత ఆదివారం ఆందోల్ మైసమ్మ ఆలయం ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు తరాల కుటుంబ సభ్యులు ఆత్మీయంగా పలకరించుకుంటూ సుమారుగా 150 మంది మనువరాలు, మనుమల్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చింతల యాదిరెడ్డి-లక్ష్మమ్మ దంపతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**

రామాపురం 132కెవి సబ్‌స్టేషన్ నుంచి 33 కెవి తొగర్రాయి ఫీడర్ చెట్లు తొలగింపు, మరమత్తుల కార్యక్రమం ఉన్నందువలన దానికి ఆల్టర్నేటివ్ సప్లై నల్లబండగూడెం నుంచి 33 కేవీ సప్లై తీసుకుంటున్నందున సప్లైలో అంతరాయం ఉండదు కానీ ఏదైనా ఎమర్జెన్సీ అయితే మాత్రం ఉదయం 6 గంటల నుంచి 11గంటల వరకు తొగర్రాయి పరిధిలో కాపుగళ్ళు, తొగర్రాయి, గనఫవరం, కూచిపూడి, గుడిబంద, సప్లైలో అంతరాయము ఉంటుందని రూరల్ ఏఈ శ్రీనివాస్ రావు తెలిపారు. మండల పరిధిలోని దొరకుంట అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలోని బండ పాలెం తమ్మర అగ్రికల్చర్, అల్వాల్ పురం అగ్రికల్చర్ ఫీడర్లలో సోమవారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ ఏరియా ఫీడర్లలో లైన్‌లోకి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత, మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఆయా గ్రామాల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## భువనగిరిలో కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త:**



ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించేందుకు బయలుదేరిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు స్థానిక జగదేకపూర్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. ఆదివారం కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయలుదేరి తుర్కపల్లి మండలం మీదుగా భువనగిరికి చేరుకున్న సందర్భంగా కేసీఆర్ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, బీఆర్ఎసన మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, పట్టన అధ్యక్షుడు కిరణన కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఊట్కూరులో ముస్తాబైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం

**కామేపల్లి,మార్చి 31, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం ముస్తాబైంది. ఏప్రిల్ 1 నుండి 4వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచేత్తారు. గ్రామంలో శ్రీ వినాయక, శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ నందీశ్వరుని, శ్రీ జంట నాగమయ్య, శ్రీ నవగ్రహముల ధ్వజస్తంభ ప్రతిష్‌ట మహోత్సవ వేడుకలు, ఆంబోతు అచ్చువేయు కార్యక్రమం నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అనంతరం 4వ తేదీన ఆయా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించనున్నారు. 1న యాగశాలకు మామిడి తోరణములు కట్టుట, 2న యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, అంకురార్పణ, ఊరేగింపు, 3న క్షీరాదివాసం, రుద్రహోమం, 4న ప్రతిష్టాపన, పూర్ణాహ/తి, ఆంబోతుకు అచ్చువచేయుట, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## రాజాపేట మండలంలో వెయ్యి ఎకరాలకు చేరిన ఎండిపోయిన పంటలు

### నర్సాపురం శివారులో ఒకే చోట పశువులకు మేతగా 150 ఎకరాల వరి పంట

### సర్వే చేసి పరిహారం వెంటనే అందించాలని రైతుల విజ్ఞప్తి






**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలో రోజురోజుకు వేగంగా పంటల ఎండిపోయే ఎకరాల సంఖ్య పెరిగిపోతూ వస్తోంది. పది రోజుల క్రితం 413 ఎకరాలు పంటలు ఎండిపోయాయని, వ్యవసాయ అధికారిని మాధవి తెలుపగా, ప్రస్తుతం ఎండిపోయిన పంట దాదాపు 1000 ఎకరాలకు చేరుకున్నట్లు తెలుస్తోంది. గోపాల చెరువు ప్రాంతం నుండి నరసాపురం శివారు వరకు దాదాపు 40 మంది రైతులు ఆరుగాలమి శ్రమించి సేద్యం చేసిన దాదాపు 150 ఎకరాల వరి పంట మరో వారం రోజుల్లో కోత కొస్తుందనే సమయంలో నీరందక పంటలు ఎండిపోయాయి. వేగంగా భూగర్భజాలాలు అడుగంటి కాకపోవడంతో 600 ఫీట్లకు పైగా లోతులో నీరు పడిపోయింది. దీంతో బోర్లు ఎండిపోవడంతో సాగునీటి సమస్య తీవ్రమైపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సర్వే జరిపి ఎండిపోయిన పంటలకు రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరారు.



## పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:**



వరి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని బిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నాయకుడు, ఖమ్మం ఎంపి నామా నామా నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఎండిన పంట పోలాలను బిఆర్ఎస్ ప్రతినిధి బృందం పరిశీలించింది. వరి పంట నష్టపోయిన రైతులు మన్నె శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావులకు చెందిన వరి పంట పొటాలను వారు పరిశీలించారు. పంట నష్టం వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుంచి సాగు నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఆయన చెప్పారు. గ్రామాలలో సాగు, తాగునీటి సమస్యలను తక్షణమేపరిష్కరించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిర్లక్షం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో ఏఒక్క రైతు పంట ఎండిపోకుండా సకాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఎండిన పంట పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ ప్రతినిధి బృందంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మదన్‌లాల్, చంద్రావతి, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బ్రహ్మయ్య, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మరికంటి రేణుబాబు, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ మండల నాయకులు కాసాని నాగేశ్వరరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, బచ్చలకూరి శ్రీనివాసరావు, ఎస్‌కే.హెస్సేన్, జటంగి వెంకన్న, బాజా నాగేశ్వరరావు, వివిధ గ్రామాల ఎంపిటిసి మెంబర్‌లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ




## రైతులను ఆదుకోవాలి

**నడిగూడెం,మార్చి31,ప్రభాతవార్త :**

యాసంగి పంటకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయినందున పరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటి వరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం ప్రారంభించలేదన్నారు. ప్రైవేటు మధ్యదళారీలను ఆశ్రయించి రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఇప్పటి వరకు క్వింటాలు రూ.2800లు ధాన్యాన్ని చెల్లించి కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యాపారస్తులు కుమ్మక్కై క్వింటాలు రూ.1950కు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

**నడిగూడెం, మార్చి31, ప్రభాతవార్త:**



మండలంలోని రత్నవరం గ్రామంలో ఇరువురు వ్యక్తులు మృతిచెందగా జీఎన్‌సీ ఫౌండేషన్ ఆదివారం మృతుల కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ ఒక్కొక్క కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదల కుటుంబాలకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించేందుకు సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నందిగామ రామారావు నర్సింహారావు, మహిమారావు, వెంకటేశ్వర్లు, సీతారాములు, నర్సింహారావు, వీరబాబు, శ్రీనివాస్‌రెడ్డి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గురైన గ్రామపంచాయతీ రోడ్డు

**మునగాల ప్రభాతవార్త:**



ఆక్రమణకు గ్రామపంచాయతీ రోడ్డు గురైన సంఘటన మండల పరిధిలోని కలకోవాలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన చిర్రా గురవయ్య రోడ్డుపైనే ఆక్రమణ గురవ చేయడంతో గ్రామపంచాయతీ రోడ్డు ప్రయాణాలు సాగకుండా అడ్డుకోవటానికి పలువరు విమర్శిస్తున్నారు. ప్రజల సౌకర్యాల కోసం అడ్డుకోవటానికి పలువురు విమర్శిస్తున్నారు. ప్రజల సౌకర్యాల కోసం ఏర్పాటు చేసే రోడ్డు ఆక్రమించిన అధికారులు పట్టించుకోవడంతో సిసి రోడ్ ఏర్పాటు ప్రజలకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అక్రమం దానిపై చర్యలు తీసుకొని రోడ్డు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# పూల గురుస్వామికి అయ్యప్ప సేవా రత్న అవార్డు

విద్యా భారతి స్వామి వారి కరకములచే ప్రదానం

కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త

భారత ఆధ్యాత్మికతలో విశిష్టమైన శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి వారి దీక్ష వ్యాప్తికి విశేషంగా కృషి చేయడంతో పాటు అయ్యప్ప తత్వాన్ని విస్తృతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప ఆలయ గురు స్వామి పూల గురుస్వామి (వంగూరి లక్ష్మయ్య) విశిష్టమైన అయ్యప్ప సేవారత్న పురస్కారం అందుకున్నారు. అయ్యప్ప తత్వాన్ని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న ఆధ్యాత్మిక పరులకు హైదరాబాద్ కు చెందిన అయ్యప్ప స్వామి జయంతి ఐక్యవేదిక ఆధ్వర్యం లో అయ్యప్ప సేవా రత్న పేరుతో అవార్డులను అందిస్తూ ప్రోత్సహిస్తోంది. ఆదివారం రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాదులోని ఈసీఐఎల్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప స్వామి వారి దీక్షను దశాబ్దాలుగా స్వీకరిస్తూ అయ్యప్ప తత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న గురుస్వాములను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. అందులో భాగంగా పూల స్వామికి పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిశులు విద్యా శంకర భారతి స్వామి వారి కరకములచే ఈ అవార్డును ప్రదానం చేసి మంగళ శాసనాలను అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వంగూరి లక్ష్మయ్య కట్టంగూర్ లో పూలు అమ్ముతూ జీవిస్తున్నాడు. గత 40 ఏళ్లుగా అయ్యప్ప దీక్ష స్వీకరిస్తూ వందలాదిమంది అయ్యప్ప మాల ధరించేలా కృషి చేయడంతో పాటు కట్టంగూర్ మండల కేంద్రంలో సాయి మణికంఠ ఆలయ నిర్మాణానికి విస్తృతంగా సేవా అందించారు. ఈ ఆలయ గురుస్వామిగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ అయ్యప్ప గురు స్వామిగా పేరొందారు. ఆయన సేవలకు గుర్తింపుగా అయ్యప్ప సేవారత్న అవార్డు రావడం పట్ల పలువురు అయ్యప్ప దీక్షాపరులు, ఆయన శిష్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూల గురుస్వామి మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా అయ్యప్ప స్వామిని సేవిస్తున్నందుకు స్వామి వారి కృపతో ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు అయ్యప్ప స్వామివారి ప్రసాదించినట్లుగా భావించి మరింత భక్తి భావంతో అయ్యప్ప తత్వాన్ని పెంపొందించేందుకు పాటుపడతానన్నారు. పూల స్వామికి అవార్డు దక్కడం పట్ల కట్టంగూర్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బజ్జూరి యాదయ్య, పెందోట సోమ, కోశాధికారి పొట్ట బత్తుల కృష్ణమూర్తి, ఆర్యన్ భజన్స్ పిల్లలమర్రి ఉపేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.






## అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందడం అభినందనీయం

- బి.లక్ష్మారెడ్డి




నల్గొండ అర్బన్, మార్చి31, ప్రభాతవార్త:- సుదీర్ఘ కాలం న్యాయశాఖలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందడం అభినందనీయమని న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అలిండియా అధ్యక్షులు బి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జిల్లా న్యాయశాఖలో పదవి విరమణ చేసిన డి.లక్ష్మారెడ్డి, వి.రమేష్‌ల సన్మానోత్సవ కార్యక్రమం జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవా సదన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పదవి విరమణ తర్వాత ఉద్యోగి కుటుంబ సభ్యులతో జీవనం సాగించాలన్నారు. పదవీ విరమణ ప్రభుత్వ ఉద్యోగికి తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కె.జగన్నాథం, ఎస్వీ సుబ్బయ్య, నాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాతంగి వీరబాబు, కార్యదర్శి ఎం.విద్యాసాగర్‌రెడ్డి, కోశాధికారి ఎండి లతిఫ్‌పాషా, సభ్యులు ఆర్.గిరిధర్, జంగయ్య, వంశీకృష్ణ, జి.సరిత, ఎం.సరస్వతి, ఎం.ఉషారాణి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## శ్రీ నిలయం టౌన్‌షిప్ బ్రోచర్ ఆవిష్కరణ

-ముఖ్య అతిథిగా ప్రజాగాయకుడు కాసాల నర్సిరెడ్డి



నల్గొండ అర్బన్, మార్చి31, ప్రభాతవార్త:- నల్గొండ మున్సిపాలిటి పరిధిలోని ఎస్ఎస్ఇన్‌ఫ్రా డెవలపర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ నిలయం టౌన్‌షిప్ బ్రోచర్‌ను ప్రజా గాయకుడు కాసాల నర్సిరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నల్గొండ మున్సిపల్ పరిధిలోని చర్లపల్లి శివారులో సకలహంగులతో వెంచర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ డిటిసిపి లేఅవుట్‌తో పాటు విశాలమైన సిసిరోడ్లు, ప్రహరీ గోడ గ్రీనరి ఏర్పాటు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వాటర్ పైప్‌లైన్ వంటి సదుపాయాలతో వెంచర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లోనే ఈ వెంచర్‌ను మార్కెట్ లో ఉంచామని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్టనర్‌లు వేనేటి శ్రీనివాసరెడ్డి, బత్తుల అనంతరెడ్డి, బాలాజీ నాయక్, నవీన్, డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లు పెట్టడం చట్టరీత్యా నేరం

-ఐపిఎల్ క్రికెట్ టోర్నీ సందర్భంగా బెట్టింగ్‌పై నిఘా

- బెట్టింగ్ ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు

- బెట్టింగ్ సంస్కృతికి దూరంగా ఉండాలి

- తిరుమల ఎస్సై సత్యనారాయణ



తిరుమలగిరి, మార్చి31,ప్రభాతవార్త:- ఐపిఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా మండలంలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్‌శాఖ నిఘా ఉంచిందని ఎస్సై సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశనం అవుతున్నాయని బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దు అని ఆయన కోరారు. ఇది అత్యంత ప్రమాదకరమైన వ్యసనం అన్నారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ప్రత్యక్ష బెట్టింగ్‌లపై నిఘా ఉంచాము అన్నారు. పౌరులను యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన బెట్టింగ్‌లు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల యువత యొక్క నడవడికపై ఆర్థికపరమైన అవసరాలపై గమనిస్తూ ఉండాలని కోరారు. బెట్టింగ్‌లకు పాల్పడేవారి బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే ఎలాంటి వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు డయల్ 100కు సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్‌రూం నెంబర్‌కు 8712686026కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

నల్గొండ అర్బన్, మార్చి31, ప్రభాతవార్త:-



భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తు నామ స్మరణతో క్రైస్తవ సోదరులు ఆదివారం ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద గల కల్వారి కరుణ చర్చిలో ఈస్టర్ సందర్భంగా డాక్టర్ వినాయకరావు డాక్టర్ ఝాన్సీరాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభు ఈ లోకాన్ని రక్షించడానికి వచ్చి శిలువలో మరణించి మూడవరోజు సమాధి నుంచి తిరిగి లేచిన దినము ఈస్టర్ పండుగ అని అన్నారు. క్రీస్తు మన అందరి పాపాముల తొలగించుటకు తన ప్రాణాన్ని వణంగా పెట్టారన్నారు. ఏసు బోధనలు మానవాళికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యేసు చూపిన కరుణ, సేవ, ప్రేమ మార్గాలలో అందరం పయనించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో చర్చిలలో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిష్టియన్ సోదరులతో ఈ ప్రాంతం కిటకిటలాడింది. యేసయ్య భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిషన్ సమర్పన్ కుమార్, చైతన్య, అరవింద్, కిరణ్, జెస్సీ, మమత, ఇందు, టైటస్, జెస్సి, చైతన్య, అరవింద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా కేసీఆర్ ఇంకా తీరు మార్చుకోలేదు

-ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పిన ఆయన తీరు మార్చుకోలేదని ఇంకా దురహంకారంతో వ్యవహరిస్తున్నాడని, పల్లెబాటలు పట్టిన కేసీఆర్‌పై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండిపడ్డారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అన్ని విధాలుగా పథకాలు అందిస్తూ దానితో పాటు విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో నువ్వు ఏమి చేయలేకనే ప్రజలు నీకు బుద్ధి చెబితే ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని రైతుల పొలాలకు వెళ్తున్నావని ప్రశ్నించారు. కాళేశ్వరం అని చెప్పి లక్షలు కోట్లు దండుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసావని అన్నారు. తెలంగాణ ప్రజలు నిన్ను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేస్తే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ మళ్ళీ రైతుల పొలాల్లోకి ఏ ముఖం పెట్టుకుని వెళ్తున్నావని మండిపడ్డారు. గత సంవత్సరం వర్షాలు తక్కువ పడటం వల్లే భూగర్భ జలాల్లో నీరు లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కరువు రాలేదని, వర్షాలు లేక ప్రాజెక్టులన్నీ ఎండిపోయాయని తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోవడం బాధాకరమే, వారి గురించి మా ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. గత ఎలక్షన్స్‌లో నిన్ను ఫామ్ హౌస్‌కు పరిమితం చేస్తే మళ్లీ ఎలక్షన్స్ వచ్చాయని పల్లెబాట పట్టావని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోటే రైతుల సంక్షేమం సాధ్యమవుతుందని బీర్ల ఐలయ్య అన్నారు. కేసీఆర్ చిల్లర మల్లార మాటలు బంద్ చేసి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్ష పాత్రను సంక్రమంగా వహించాలని అన్నారు.



## బిఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా నేరెళ్ల ప్రభుదాస్

చండూరు,31మార్చి,(ప్రభాతవార్త):



బహుజన సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రభుదాస్ నియమితులయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ శనివారం జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర,జిల్లా,మండల అసెంబ్లీ నాయకుల పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర కోఆర్డినేటర్ మంతపురి బాలన్న, ఉపాధ్యక్షులు దాగిళ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని,కార్యదర్శులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ బిఎస్పీ జిల్లా నాయకత్వం తనపై నమ్మకంతో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్‌గా బాధ్యతలు అప్పగించి నియామక పత్రాలు అందించారని ,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ,అన్ని వర్గాల పేద ప్రజలకు అండగా ఉంటానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సైనికుల్లా పని చేయాలి

...పందుల సత్యం గౌడ్



**చండూరు,31మార్చి,ప్రభాతవార్త:** ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని చండూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అన్నారు. ఆదివారం చండూరు పట్టణంలో గల పలు బూత్ కమిటీలకు అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేసి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, పథకాలు అందేలా కృషి చేయాలన్నారు.205 బూత్ కమిటీ అధ్యక్షుడిగా పల్లెగోని చంద్రమౌళి,206 బూత్ అధ్యక్షుడిగా దుస్స గణేష్,207బూత్ అధ్యక్షుడిగా దోటి శివకుమార్,209 కల్లెట్ల పెద్ద పాండు, 212 చెరుపల్లి కృష్ణ,214 తరికంటి రాజు,215బూత్ కమిటీ అధ్యక్షుడిగా సంపత్ భూపతి రెడ్డిలను నియమించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశం,రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులుగౌడ్, తడకమల్ల శ్రీధర్,కటికం నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి అవిశ్వాస తీర్మాణంలో సిపిఐ(ఎం)ది తటస్థ వైఖరే!

ప్రకటించిన ఆ పార్టీ మండల కమిటీ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 (ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల పరిషత్ అధ్యక్షులు గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిపై నేడు నిర్వహించనున్న అవిశ్వాస తీర్మాణ బలనిరూపణలో సిపిఎం తటస్థ వైఖరిని అవలంభించాలని సిపిఎం మండల కమిటీ నిర్ణయించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారిలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గీతంలో ఎంపిపి గుత్తా ఉమాదేవిపై టిఆర్ఎస్ ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు సిపిఎంతో ఎట్లాంటి సంప్రదింపులు జరగకుండా సొంతంగానే నిర్ణయం తీసుకున్నారన్నారు. నేడు జరగనున్న అవిశ్వాస బల నిరూపణలో బిఆర్ఎస్ సంఖ్యాపరంగా ఒక్కరు తక్కువ ఉండటంతో సిపిఎంను బల నిరూపణలో పాల్గొనాలని బిఆర్ఎస్ కోరుతుందన్నారు. నేడు జరగనున్న బల నిరూపణలో సిపిఎం ఇటు కాంగ్రెస్‌కు, అటు బిఆర్ఎస్‌కు ఎవ్వరికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా ఉండాలన్నదే మా పార్టీ మండల కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణం

..కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

చింతపల్లి,31మార్చి,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలంలో గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వరస్వామి కొండపైన బ్రహ్మోత్సవాలలో భాగంగా వేద బ్రాహ్మణులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వందలాదిగా భక్తులు తరలి వచ్చి తేరు లాగారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.కాలసర్ప దోష నివారణకు వేద బ్రాహ్మణులు సర్ప దోష నివారణ హోమాలు నిర్వహించారు.కొండపైన సాయంత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా,వైభవంగా నిర్వహించారు.మాల్ వెంకటేశ్వర నగర్ ఉడిపి హోటల్ యజమాని మంజు దంపతులు,చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి,ఆకుల బాలనారాయణ,హరిత దంపతులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ముత్యాల తలంబ్రాలు శ్రీ కలియుగ హరిహర క్షేత్రం విజయమూరు వారు సమర్పించారు.కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు శ్రీనివాస్ ఆచార్యులు,పవన్ శర్మ,పాండియన్ ,మానాల, శ్రీనివాస్ సరస్వతి తదితరులు ఉన్నారు.

## సంవత్సరం అంత పండగలు

ఒక ్క రోజేలో మన లిటిల్ బడ్స్ హైస్కూల్‌లో..

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త



సాధారణంగా మన తెలుగు సంవత్సరాది ఉగాది మొదలుకుని సం.రం చివర పండుగా హోళీతో ముగింపు పలికే పండుగ వాతావరణాన్ని బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ ఉన్నత పాఠశాలలో ఒక్క రోజులోనే విద్యార్థులు ఉగాది, శ్రీరామనవమి, రాఖీ, బోనాలు, వినాయక చవితి, బతుకమ్మ, దసరా, దీపావళి, పీర్ల పండుగ, కృష్ణాష్టమి, క్రిస్టమస్, సంక్రాంతి, శివరాత్రి, సమ్మక్క సారక్కల జాతరలను ఏర్పాటు చేసి, వాటి విశిష్టతలను తెలుపుతూనే ఈ పండుగలను సెలబ్రేట్ చేసుకుని ఒక్క నూతన ఒరవడిని ఏర్పారిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కో ప్రత్యేక ఉంది అని, ఇలా అన్ని పండుగలు ఒక్కరోజునే నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, సహజంగా పండుగలు అంటేనే అంతకు ముందు రోజు వరకు పడ్డ కష్టాన్ని అంత మరిచిపోయి, పండుగరోజు అంత ఆనందంగా ఉంటారని, అలాంటిది సం.రానికి సరిపోయే ఆనందం అంత ఒక్కరోజు మా పాఠశాలలో ఏర్పాటు చేయడం మాకు ఇంకా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుక్క కాశీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఎలుగల నరేందర్, రామూర్తి, మంజుల, శ్యామల, హిమబిందు, సుప్రజ, చంద్రకళ, నిర్మల, జ్యోత్స్న, మానస, సునిత, లక్ష్మీ, వైదేహి, రూప, పార్వతి, వీణ, గీత, దీప, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులున్నారు.

## పండితాపురం పశువుల సంత వేలం లేనట్లే..!

కామేపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన కామేపల్లి మండలం కొమ్మినే పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల వారాంతపు సంత బహిరంగ వేలం నిలిచిపోయింది.ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఎన్నికల కోడ్ వస్తుందనే ఆలోచనతో సంబంధిత అధికారులు మార్చి 4న, 11న,తేదిన వేలం నిర్వహించిన ప్రభుత్వ మద్దతు ధర రూ.2,40,11,840లు రాకపోవడంతో వాయిదా వేశారు.

## మునుగోడు వార్త

## ఎంపిపిపై అవిశ్వాసం దురదృష్టకరం

..బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్


మర్రిగూడ,31మార్చి,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ ఎంపిటిసిలు కాంగ్రెస్ ఎంపిటిసిలతో కలిసి ఎంపిపిపై అవిశ్వాసం పెట్టడం దురదృష్టకరం అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ ,కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్టుగా కొట్లాడుతూ ఉంటే మర్రిగూడ మండల బిఆర్ఎస్ ఎంపిటిసిలు కాంగ్రెస్ ఎంపిటిసిలతో కలిసి అవిశ్వాసం పెట్టడం చాలా బాధాకరం అని,పార్టీ ప్రతిష్టను గంగలో కలుపుతున్నారని లింగం గౌడ్ అన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం

మర్రిగూడ,31మార్చి,(ప్రభాతవార్త):



మండలంలోని తుమ్మడపల్లిలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అలివేలు మంగ పద్మావతి సమేతంగా రథంపై కొలువుదీరిన వెంకటేశ్వరస్వామివారికి ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా గర్భగుడిలో మూల విరాట్‌కు పూజలు చేశారు. నిర్వహించారు.రథాన్ని లాగడానికి యువకులు పోటీ పడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ,మాజి సర్పంచులు అయిలి లక్ష్మినరసింహ,కొట్టం మాధవి రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ గోవర్ధన్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టం శివ యాదవ్,మాజి ఉప సర్పంచ్ కొట్టం మల్లేష్, నాయకులు చల్లా పాండురంగారావు, కొట్టం లింగయ్య, యాదగిరి, చల్లం వెంకటేష్,బద్రి యాదవ్, చింటు,గణేష్, శ్రవణ్, శ్రీనివాస్, యాదయ్య, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరకొండ, మార్చి 31, (ప్రభాతవార్త):




దేవరకొండ పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పేద ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం పట్ల మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జాల నరసింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, లోకసాని శ్రీధర్ రెడ్డి, రహత్ అలీ, కిన్నెర హరికృష్ణ, సుభాష్ పాల్గొన్నారు.

# శాలివాహన (కుమ్మరి) సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

<u>*చిట్యాల రూరల్, మార్చి31, ప్రభాతవార్త:*</u>

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శాలివాహన (కుమ్మరి) సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆ సంఘం భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు, సభ్యులు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా అరూరి జానయ్య, ఉపాధ్యక్షులుగా అరూరి నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా అరూరి జంగయ్య, డైరక్టర్లుగా అరూరి రాములు, అరూరి లింగస్వామి, అరూరి రమేష్, అరూరి శ్రీను, బొడ్డుపల్లి శ్రీకాంత్, ఏరుకొండ బసవయ్య అరూరి ధనుంజయ, అరూరి స్వామిలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అద్యక్షుడు అరూరి జానయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, కుమ్మరి కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అరూరి వీరయ్య, మాజీ



ఎంపిటిసి సభ్యుడు అరూరి శ్రీను, సంఘం సభ్యులు నాయకులు అరూరి శ్రీశైలం, అరూరిశివ, అరూరి ఎట్టయ్య, మల్లయ్య, పెంటయ్య, లింగయ్య, స్వామి, లక్ష్మినర్సు, జానయ్య, నర్సింహ, రాము, కుల సంఘం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. .

## గ్రామ శాఖ ఏర్పాటు

<u>*నార్కట్‌పల్లి మార్చి 31 ప్రభాతవార్త*</u>



మండలంలోని శాపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మాజి సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుఇగా భాషపాక విజయ్ , ప్రధాన కార్యదర్శిగా మాంద్ర పెద్దగొల్ల రమేష్, ఉపాధ్యక్షుడు సాగర్ల యాదయ్య, పొన్నెబోయిన లింగయ్య, కార్యదర్శులు బొడ్డుపల్లి యాదయ్య, యువజన విభాగం అధ్యక్షుడు సుంకరబోయిన సతీష్, ప్ర.కార్యదర్శి పొన్నెబోయిన నరేష్, పోలోజు వెంకన్నలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో మాజి ఉపసర్పంచ్ నిమ్మనగోటి వెంకన్న, నిమ్మనగోటి లింగయ్య, మాగి నాగరాజు, భాషపాక ఇద్దయ్య, సిలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోలి సాగర్ రెడ్డి, కంచి పాపయ్య, కన్నెబోయిన స్వామి, కన్నెబోయిన శ్రవణ్, ఉడుతల వెంకన్న, జాల ముకుందం, గోలి రాజశేఖర్ రెడ్డి, బరిగెల పరమేశ్, ఏర్పుల ఏషోబు, చింత నర్సింహ్మా, మాగి కృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి





- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్
- ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్
- 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో విఫలం

**నిడమనూరు, మార్చి 31, ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం నిడమనూరు మండలం కేంద్రంలోని వేంపాడు గ్రామంలో ఎండిన పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం పట్ల రైతుల ప్రయోజనాలు కాపాడడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైనా నేటికి రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, పూర్తిస్థాయిలో రైతుబంధు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎడమ కాల్వ నీటితో చెరువులను, కుంటలను నింపి రైతుల పంటలను అదుకునేందుకు ప్రభుత్వానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 76 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తే అందులో 30 శాతం పంట పొలాలు ఎండిపోయ్యాయన్నారు. పంటలు ఎండిపోవడానికి, రైతు నష్టపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి ప్రభుత్వం రూ. 25 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. మోసపూరిత వాగ్ధానాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు తగిన గుణపాటం చెబుతారని పేర్కొన్నారు. కేసీఅర్ అరోగ్యం పూర్తిగా సహకరించకపోయిన ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలనే జనగాం సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో బస్సు యాత్ర చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, కట్టెబోయిన గురువయ్య, పోలె డేవిడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, గౌరవ సలహాదారుడు బొల్లం రవి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, కేశబోయిన జానయ్య, ఎంపీటీసీ నారాయణ, నల్లబోతు వెంకటేశ్వర్లు, అర్వ స్వాతి, అశోక్, అల్లం శ్రీను, భాస్కరి నారాయణ, గన్నెపాక లక్ష్మయ్య, అన్నెబోయిన కొండల్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలు, సంతాప కార్యక్రమాల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట గ్రామ వాస్తవ్యులు నమిలే మచ్చేందరన, విజయ్ కుమార్‌ల ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆదివారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పాల్గొని ఫోటోలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### -వివాహ వేడుకల్లో పాల్గొన్న బీర్ల

రాజాపేట మండలం పాముకుంట గ్రామ కాంగ్రెస్ నాయకుడు కొలిపాక వెంకటన్ నర్స్ కూతురు వివాహం ఆదివారం జరగగా హాజరైన ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నూతన దంపతులను ఆశీర్వదించారు. మండల నాయకులు బత్తిని పాండు, రంగ నరేష్, మాజీ సర్పంచ్ రంగ వీరస్వామి, ఎండి.షరీఫ్, జూనియర్ షరీఫ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.






## జానయ్యను కాపాడిన తోటి గీతకార్మికులు

<u>*నార్కట్‌పల్లి మార్చి 31 ప్రభాతవార్త*</u>



తాడును చుట్టుపట్టడానికి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు మొకు జారి తలకిందులైన గీత కార్మికుడు రాచకొండ జానయ్య గౌడ్‌ను తోటి గత కార్మికులు కాపాడిన సంఘటన ఆదివారం నార్కట్ పల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జానయ్య మొకు జారి తలకిందులుగా అయ్యి సహాయం కోసం ఎదురు చూడసాగగా అక్కడే ఉన్న ఉడతల స్వామి గౌడ్, అనంతుల నాగరాజు గౌడ్‌లు అత్యంత ధైర్య సాహసాలతో చెట్టు ఎక్కి జానయ్యను జాగ్రత్తగా క్రిందకు దింపారు.వారిరువురి సాహసంతో జానయ్యకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడడం జరిగింది.

## బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

<u>*కేతేపల్లి, మార్చి 31,ప్రభాతవార్త:*</u>



బిజెపి భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలి అని గుడివాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్వోజు నర్సింహచారి, మల్లేష్ పొడిశెట్టి రవి వెంగలి గోపి, ఉపేందర్,జానీ, శివ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

<u>*కేతేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:*</u>



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన జడ ఉపేందర్ కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

## నేడు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

<u>*కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త*</u>

కట్టంగూరు మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ లు ప్రారంభిస్తాను ఎపియం కస్పరాజు సైదులు ఆదివారం తెలిపారు. ఈమేరకు ఎపీఓ అందజేసిన వివరాల ప్రకారం మండలంలోని అయిటిపాముల, చెరువు అన్నారం, కురుమర్తి, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, ఈదులూరు, నారెగూడెం, పరడ తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

వార్త



# రైతుల పక్షాన పోరాడుతాం



మొదటి పేజీ తరువాయి

దుఃఖంలో ఉన్న అన్నదాతలను చూస్తే ఎంతో బాధకలుగుతుందన్నారు. రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే ఓదార్చడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరు సాగించి రైతులకు న్యాయం చేసేంతవరకు నిద్రపోనని అన్నారు. గడిచిన 8 సంవత్సరాల కాలంలో సాగునీటికి ఎంతో ప్రాధాన్యత కల్పించామన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటలు విద్యుత్ ఇచ్చామని, వ్యవసాయాన్ని స్థిరీకరణకు కృషి చేశామన్నారు. సాగునీటి వనరులను పునరుద్ధరించి సాగునీరు అందించామని పేర్కొన్నారు. రైతు బంధు పథకం ద్వారా అదనపు పెట్టుబడి సహాయాన్ని అందించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగిలో ఎకరం, రెండు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతు బంధు సహాయాన్ని అందజేసి చేతులు దులుపుకుందని అన్నారు. రైతు భీమా ద్వారా రైతుల కుటుంబాలకు భరోసా కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. 2014కు ముందు తెలంగాణ రాష్ట్రంలో 30 నుంచి 40 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే దిగుబడి వచ్చిందని బీఆర్ఎస్ పాలనలో రూ.3కోట్ల మెట్రిక్ టన్నుల పైబడి ధాన్యం దిగుబడి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ధాన్యం దిగుబడిలో నెంబర్ 1 రాష్ట్రం అయిన పంజాబ్‌తో తెలంగాణ రాష్ట్రం పోటీపడిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పరిస్థితి పంటల పరిస్థితి ఎలా ఉందో అర్థం మవుతుందని అన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు కేసిఆర్ స్పష్టం చేశారు. ఇంత తక్కువ సమయంలో రైతుల పరిస్థితి ఇంత గమనీయంగా తయారవుతుందని ఊహించలేదని కేసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల దుస్థితి చూసి బరువైన గుండెతో మాట్లాడుతున్నానని అన్నారు. గడిచిన 100 రోజుల్లో 200ల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు కేసిఆర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ 1గా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎందుకు ఇలా అయ్యిందో అర్థం కావడం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ఆడబిడ్డా బిందె పట్టుకుని రోడ్లపైకి రాలేదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఖాళీ బిందెలతో మహిళలకు ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతీ ఇంటికి నీటిని సరఫరా చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథను నిర్వహించడంలో విఫలం కావడంతోనే సాగునీటి గోస ఏర్పడిందని అన్నారు. నీళ్ళ ట్యాంకర్లతో విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నారని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. తెలంగాణలో పంట నష్టం వాటిల్లని జిల్లా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రైతులు బాధపడుతున్నారని కేసిఆర్ పేర్కొన్నారు. తిరిగి జనరేటర్, ఇన్వేటర్‌లు దర్శనమిస్తున్నాయని అన్నారు. బోరుబండ్లు హోరెత్తుతున్నాయని అన్నారు. ప్రపంచమే మెచ్చిన మిషన్ భగీరథను అమలు చేయడంలో కాంగ్రెస్‌కు ఇబ్బంది ఏమీటని ప్రశ్నించారు. హైద్రాబాద్‌లో ఒక్క రూపాయికి నల్లా కనెక్షన్ ఇచ్చామన్నారు. హైద్రాబాద్‌ను పవర్ హై ల్యాండ్‌గా మార్చామన్నారు. 35వేల కోట్లతో విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేశామన్నారు. తాజాగా ఎంటీపీసీ నుంచి 14వేల మెగావాట్లకు స్థాపిత విద్యుత్‌ను పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. కేసిఆర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న క్రమంలో విద్యుత్ పోయింది. రాష్ట్రంలో కరెంటు సరఫరా పరిస్థితి ఇలా ఉందని ఎద్దేవా చేశారు. కట్టిన ఇండ్లు, పెట్టిన పొయ్యి ఉన్న ఇంటిని నడిపించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. మూడు లైన్‌లలో నేషనల్ పవర్ బ్రిడ్‌ను అనుసంధానం చేశామన్నారు. విద్యుత్ సంవత్సరం నడిపించడానికి టెక్నోక్రాట్‌లను నియమించామన్నారు. కృష్ణాబోర్డు అనేది మనకేమి సూపర్‌బాస్ కాదన్నారు. కృష్ణారివర్డ్ కేవలం ఏజెన్సీ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కోవడం ఛీప్ పాలిటిక్స్ అని అన్నారు. కుక్కలను, నక్కలను గుంజుకుని సంకలు సరుచుకుంటున్నారని అన్నారు. రూ.1450 కోట్లతో సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామని ఎందుకు నిర్వహించడం లేదని విమర్శించారు. చిల్లర డ్రామాల కోసం కాళేశ్వరం నీళ్ళు వదిలేశారని అన్నారు. దేవాదుల నీళ్ళు ఎందుకు పంప్ చేయడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలకే పరిమితం అయ్యారని అన్నారు. కేసిఆర్ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎన్నికల అధికారులు ఎన్నికల నిబంధనలో బాగంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ముందు బోరున విలపించిన రైతులు

కాగా తలాపునే సాగు నీరు నిల్వ ఉన్నా ... అధికారుల అలసత్వంతో నేతల నిర్లక్ష్యంతో సాగునీటిని విడుదల చేయకపోవడంతో చేతికి అందివచ్చిన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయని గుండాల మండలం మరిపడగ గ్రామరైతులు కేసిఆర్ ముందు బోరున విలపించారు. రేపో... మాపో చేతికి అందాల్సిన పంటలు ఇరిగేషన్ అధికారుల పుణ్యమా అంటూ తమ పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్నా కనికరం చూపే నాథుడే కరువయ్యాడని పలువురు రైతులు కన్నీరు, మున్నీరుగా విలపించారు. వందల కోట్లతో రిజర్వాయర్ నిర్మించినప్పటికి సాగునీరు రాకుండా అడ్డగోలుగా దోచుకున్న సంబంధిత అధికారులు చేతులు ఎత్తేయడంతో చేతికి రావాల్సిన పంటలు బీటలు బారాయి. దొరికిన చోటెల్లో అప్పులు చేసి తమ పంటలను సేద్యం చేశామని ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ అప్పులు చేర్చి తీర్చాలో దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నామని గుండాల మండలంలోని వెల్మజాల, అనంతారం, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల రైతులు కేసిఆర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మరిపడగ రెవెన్యూ శివారు సమీపంలో ధరవత్‌తండాలో ఒక రైతు లక్షల రూపాయలు ధారపోసి ఐదు బోర్లు వేసినా చెమట చుక్క రాక చేతికి అందివచ్చిన పంటలు నిట్ట నిలువునా ఎండిపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిన కనికరం చూపే నాథుడే కరువవ్వడంతో పాటు ఎండిపోతున్న పంటలకు సాగునీరు ఇవ్వాల్సిన అదికారులు చేతులు దులుపుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆపన్నహస్తం అందేలా తమరు చొరవ చూపకపోతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొందని పలు రైతు కుటుంబాలు మాజీ ముఖ్యమంత్రి ముందు గోడు వెల్లబుచ్చుకున్నారు.













# రారండోయ్...

## రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు

- శ్రీరాముడు స్వయంగా ప్రతిష్టించిన లింగమే రామలింగేశ్వరుడు
- పురాణం... ప్రత్యేకతలకు నెలవు
- చారిత్రకం, ఆధ్యాత్మికం...రాంపల్లి గుట్ట
- నేటి నుండి ఈనెల 7 వరకు బ్రహ్మోత్సవాలు



చిట్యాల రూరల్, మార్చి 31,ప్రభాతవార్త: ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందినది నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుంద్రాంపల్లి (రాంపల్లి) గుట్ట, త్రేతాయుగంలో శ్రీరాముడు స్వయంగా ఈ గుట్టపై ప్రతిష్టించిన లింగాన్ని రామలింగేశ్వరస్వామిగా భక్తులు పిలుస్తారు. నాటి నుండి ఈ గుట్ట మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందుతుంది. రామలింగేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారంగా... కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ఈ ఆలయం ఎంతో ప్రత్యేకం. చూపరులను ఆకట్టుకునే శిల్ప సంపదకు నెలవు. ఈ గుట్ట గుంద్రాంపల్లి గ్రామ శివారులో విజయవాడ-హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉంది. ప్రతి సంవత్సరం శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద బ్రహ్మోత్సవాలను చుట్టుప్రక్కల ఎక్కడాలేని విధంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలను వారం రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 7 వరకు కొనసాగే ఉత్సవాల కోసం గుట్టను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఉత్సవ కమిటి సభ్యులు శోభయమానంగా తీర్చిదిద్దారు.

### స్థల పురాణం

త్రేతాయుంగంలో లంకలో ఉన్న సీతమ్మను తీసుకురావడానికి రాముడు రావణునితో జరిగిన యుద్ధంలో రావణుడు అవసాన దశలో రాముని పిలుచుకొని రామ! నేను పరమ శివభక్తుడుని, నా దైవానికి కోటిలింగాలు ప్రతిష్టిస్తానని మొక్కుకున్నాను. నీవు యుద్ధములో జయించినావు కనుక నా కోరిక పూర్తిచేయాలని కోరుతూ నేలపై వాలిపోయాడు. రావణాసురుని మరణవాంగ్మూలము కోరిక మేరకు శ్రీరాముడు రాంపల్లి గ్రామాన్ని సందర్శించి గుట్టకింద భారీ నంది విగ్రహాన్ని, గుట్టపైన గర్భగుడిలో శివలింగాన్ని పంచలింగాలను దివ్యముహూర్తమున ప్రతిష్టించాడని ఈ విధంగా స్థల ప్రాశస్త్యం పొందినదే రాంపల్లి అని ప్రజల నమ్మకం. ఇక్కడ శ్రీరాముడు స్వయంగా ప్రతిష్టించిన లింగమే శ్రీరామలింగేశ్వర స్వామిగి పిలవబడుతున్నది. ఈ గుట్ట కింది భాగంలో కోనేరు, కుడి ప్రకకన శివాలయం, వెనుకభాగంలో పంచలింగాలు, కుడి ప్రక్కన రేణుకాదేవి పుట్ట రూపంలో దర్శనమిస్తుంది. పంచలింగాల దర్శనానికి గుట్టకింద ఉన్న కోనేరులో స్నానం చేసి నందీశ్వరుడు దర్శించుకొని గుట్టపైకి వెళ్ళాలంటే సుమారు రెండ వందల మెట్లు ఎక్కవలసి ఉంటుంది. రాతితో నిర్మితమైనది. శిథిలావస్థకు చేరడంతో మరమ్మతులు చేయించారు. అలా గుట్టపై శివుని ఆలయం కూడా ప్రాకారాల దగ్గర నుండి గర్భగృహంలో పైకప్పు నిర్మాణాల కొరకు రాతిని వినియోగించటం ఆనాటి కాకతీయుల శిల్పకళా నైపుణ్యానికి ఈ ఆలయం ఇప్పటికీ ఆదర్శమే. కాకతీయుల నిర్మాణ శైలిలో అపురూపమైన చిత్రాలకు ఇక్కడ ప్రాణం పోశారు. ప్రతి శిలపం నాటి చిత్రకళా నైపుణ్యాన్ని, నాటి శిల్పుల గొప్పతనాన్ని చూపిస్తుంది. ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలు ఉండగా ఇవి పూర్తిగా శిథిలావస్థకు చేరాయి.

### శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద జాతర

కాకతీయ రాజు ప్రతాపరుద్రుని కాలంలో శివాలయాలు నిర్మించినట్లు శిలాశాసనం బట్టి తెలుస్తోంది. క్రీ.శ 1316 గుట్టపైన శివుని గుడి ఎంతో అద్భుతంగా నిర్మించడం జరిగింది. ప్రతాపరుద్రుడి భార్య ముప్ప మహాదేవి క్రీ.శ 1317లో జాతర ప్రారంభించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అప్పటి నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చి నిత్యపూజలు అందుకుంటున్నాడు. ప్రతి నెల అమావాస్య పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. 1950 నుండి ప్రతియేటా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామం నుండి దేవతామూర్తులను గుట్టపైకి తీసుకొని వెళ్ళి ఫాల్గుణ మాసం బహుళ సప్తమి నుండి చతుర్థశి



వరకు వారం రోజుల పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతారు. జిల్లా నలుమూలల నుండి అశేష భక్తజనం ఈ ఉత్సవాలకు తరలివస్తారు. కోరిన కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామి భక్తుల పాలిట ఇలవేల్పుగా విరాజిల్లుతున్నాడు. పార్వఈ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, కుంకుమార్చనలు, ఆకు పూజలు, ప్రతిపూజ నేత్రపర్వంగా, తెల్లవారుజామున అగ్నిగుండాలు, రథోత్సవ కార్యక్రమాలలో భక్తులు అత్యంత నిష్టతో పాల్గొంటారు. భక్తులు అగ్నిగుండంలోని నిప్పుకణికలపై నడిచి తమ భక్తిని చాటుకుంటారు. భక్త జనసందోహంతో ఆప్రాంతమంత కిటకిటలాడుతూ, దైవ నామస్మరణతో మారుమోగునున్నాయి. ఆనవాయితీగా ఇప్పటికీ రైతులు ఎడ్లకు, వాహనాలకు పూజలు చేసి ఫలహార బండ్లతో గుట్ట వద్ద జరిగే జాతరకు ఊరేగింపుగా వెళ్తుంటారు. ముస్లీం సోదరులు కూడా అక్కడ ఉన్న దర్గాకు గంధం సమర్పించడం జరుగుతుంది.

### గర్భాలయ ప్రత్యేకత

కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ గర్భాలయంలో పానవట్టం చతురస్రాకారంలో ఉండటం విశేషం. గర్భాలయంలోని శివలింగపై సూర్యకాంతి పరావర్తనం చెందేలా నిర్మించడం నాటి పాలకుల నిర్మాణ వైశిష్యానికి నిదర్శనం. గర్భాలయం చీకటిగా ఉన్న శివలింగం మాత్రం తేజోవంతంగా కనిపించడం ప్రత్యేకత.

### పంచలింగాలు

పంచభూతములు ఈశ్వర సంకల్పము చేత ఏర్పడినవి. సర్వ జనావళికి సమస్త శుభములు, ఆయురారోగ్యాలు, సంపదలు ప్రసాదించు ఆ మహేశ్వరుని రూపాలే పంచభూత మహాలింగాలు. రాంపల్లి గ్రామంలోని ఈ పవిత్ర క్షేత్రంలో శ్రీరాముడు పంచలింగాలు ( వాయులింగం, పృథ్విలింగం, తేజోలింగం, ఆకాశ లింగం, జలలింగం) ప్రతిష్టించినట్లు పురాణాలు చెబుతున్నాయి.

### కోనేరు

గుట్ట కింద భాగంలోని కోనేరులో రాజులు, ఋషులు, యోగులు, స్నానాలు ఆచరించి, యజ్ఞాలు జరిపించారు. ఈ కోనేరులో నీరు నిండుగా ఉన్నప్పుడు మృదంగ, డమరుక, శంఖం, వంటి వాయిద్యాల శబ్ధాలు వినిపిస్తాయని పూర్వీకులు చెబుతుంటారు. పంచలింగాల దేవాలయాలకు పుష్కరిణియే కోనేరు. సూర్యుడు, ఆరోగ్య, ఐశ్వర్య, శక్తి ప్రదాత అని ప్రార్థించి ఈ కోనేరు వల్ల ఎంతో మంది భక్తులు సంపూర్ణ ఆరోగ్యం పొందారని పలువురు చెబుతుంటారు.

### ప్రాచీన ఆలయాలను పరిరక్షించాలి

వందల ఏళ్ళ నాటి దేవాలయాలను వాటి ఆనవాళ్ళు ధ్వంసమవుతున్నాయి. నాడు దేదీప్యమానంగా వెలిగిన ఈ ఆలయాలు... నేడు ధ్వంసమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. మండలంలోని పలు గ్రామాల్లో లక్షల రూపాయలు వెచ్చించి నూతన దేవాలయాలు నిర్మాణం చేపడుతున్నారు. కానీ వారసత్వ సంపద అయిన పురాతన దేవాలయాల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం లేదు. శిథిలావస్థకు చేరిన కోనేరు, పంచలింగాలు, పురాతన శివాలయం, వీరభద్రుడి ఆలయం, గొబ్బెలమ్మ, రేణుక ఎల్లమ్మ పుట్ట పునర్నిర్మాణ పనులు చేపట్టి నాటి కాకతీయుల సంపదను కాపాడాలని ప్రజలు దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులను కోరుతున్నారు.

### ఉత్సవ కమిటి ధర్మకర్తలు వీరే....

గుంద్రాంపల్ల జాతరకు ఈ ఏడాది పాలకమండలిని నియమించకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులు ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటి చైర్మన్‌గా బండ లింగస్వామి, సభ్యులుగా రెడపాక స్వామి, గరిషె అలివేలు యాదయ్య, దోర్నాల సంజీవ, కంచర్ల నారాయణలను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నియమించారు.

### రోజువారీగా కార్యక్రమాలు

ఏప్రిల్ 1న ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యావాచనం, స్వస్తివాచనం, అఖండ దేవస్థాపనం, సాయంత్రం గ్రంథోత్సవము, 2న స్వామివారికి అభిషేకము, అకుంరార్పణ, ధ్వజారోహణం, 3న ఉదయం రుద్రహోమం, భక్తాంజనేయ స్వామికి అభిషేకం,



కలశస్థాపన, అంకురార్చన, బస్వాముద్ద, రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన అనంతరం అన్నదా కార్యక్రమం, రాత్రి శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అనంతరం చిన్న రథోత్సవం, 4న సాయంత్రం పలహారపు బండ్లు, దీపారాధనలు రాత్రికి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుట, రాత్రికి అగ్నిగుండాలు, కుంబాభిషేకము, పెద్ద రథోత్సవం, విద్యార్థుల నృత్య కోలాట బృందం సాంస్కృతిక కార్యక్రమాలు, 5న శ్రీ పార్వతీ దేవికి కుంకుమార్చనలు, దైవదర్శనాలు, 6న రాత్రి 11 గంటలకు చక్ర రథోత్సవం, గ్రామ కళాకారులచే యక్షగానం వీధి భాగవతం, 7న తెల్లవారుజామున గుట్ట వద్ద నుండి పార్వతీ









పరమేశ్వరులు గ్రామోత్సవం చేస్తారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం : బండ లింగస్వామి, ఉత్సవ కమిటి చైర్మన్, గుంద్రాంపల్లి



వారం రోజులపాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం ఇబ్బందులు కలుగకుండా, గత లోపాలను సరిదిద్దు కుంటూ గుట్ట వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. పోలీసుశాఖ సహకారంతో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోవడం చర్యలు తీసుకుంటున్నాం. అన్నిశాఖల అధికారులతో, అఖిలపక్షం నాయకులతో కలిసి ఉత్సవాలను విజయవంతం చేస్తాం.

# ఘనంగా పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర

మిర్యాలగూడ, మార్చి 31 (ప్రభాతవార్త)



స్థానిక దామరచర్ల శివారులో వేంచేసియున్న పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే జాతరకు దామరచర్లతో పాటు తాళ్లవీరప్పగూడెం, వీర్లపాలెం, ఇర్కిగూడెం, నర్సాపురం తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మూడు గ్రామాలకు పొలిమేరలో ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై విరాజిల్లుతోంది. తమ కోరికలు తీర్చిన ముత్యాలమ్మ తల్లికి భక్తులు పొంగళ్ల నైవేద్యాలుగా సమర్పించారు. కోళ్లు, పొట్టేళ్ల బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వైభవంగా సాగిన జాతర మహోత్సవంలో కోలాటాలు, ఎడ్ల పందాలు భక్తులను అలరించాయి. ఆలయ కమిటీ భక్తులకు ఉచితంగా తీర్థప్రసాదాలు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజల అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలం వెంకన్నయాదవ్, మాజీ జాతర నిర్వాహకులు బంటు రాము, కందుల సైదిరెడ్డి, మాజీ సర్పంచులు బంటు కిరణ్, నాగునాయక్, ఘని, జి.శ్రీనివాస్, సద్దాం, శంబయ్య, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రేక్షకులను అకట్టుకున్న జాతీయస్థాయి నందినీ నాటకోత్సవాలు

మిర్యాలగూడ, మార్చి 31 (ప్రభాతవార్త)





మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి(మినీరవీంద్రభారతి)లో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి నాటక పోటీలు ఆదివారం ప్రేక్షకులను అకట్టుకున్నాయి. ఈ నాటిక ప్రదర్శనను శ్రీవెంకటేశ్వరదేవాలయ చైర్మన్ నూదిని వెంకట్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది సిహెచ్ రఘురామారావు, బిజెపి నాయకుడు చిలుకూరి శ్యామ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఉదయం 11గంటలకు వరంగల్‌కు చెందిన మయూరిఆర్ట్స్ క్రియేషన్స్ వారిచే ఉన్నది ఒకటే జీవితమనే సాంఘీక నాటకం, కాకినాడకు చెందిన యంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్ వారిచే మహావీర బబ్రువాహన అనే పద్య నాటకం, సాయంత్రం వరంగల్‌కు చెందిన డ్రిమెటిక్ అసోసియేషన్ వారికి మహారాణి రుద్రమదేవి అనే పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ఆదివారం సెలవు కావడంతో ప్రేక్షకులు భారీగా హాజరై కరతాళ ధ్వనులతో నటీనటులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు, ప్రధానకార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, అర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచారకార్యదర్శి మామిడాల ఉపేందర్, వెంకట్, శ్రీనివాస్‌రావు, సాయిజి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు

చింతలపాలెం మార్చి 31 (ప్రభాతవార్త)



క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నతరోజు ఈస్టర్ అని క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మతపెద్దలు ఉద్బోధించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో మత పెద్దలు ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును అనుభవించి మూడవ దినం ఆదివారం పునరుత్థానం అయ్యారని చెప్పారు. ఆయన తన రక్తముతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారన్నారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసం కలిగి ఉన్నవారికి ఆయన అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రభువు చూపిన మార్గంలో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు.

# కృష్ణ ఎక్స్ప్రెస్ తప్పిన భారీ రైలు ప్రమాదం

ఆలేరు (ప్రభాతవార్త):

కృష్ణా ఎక్స్ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. ఆలేరు రైల్వే స్టేషన్ దగ్గర రైలు పట్టా విరిగిపోయింది. విచిత్రమైన శబ్దం రావడంతో ప్రయాణికులు అప్రమత్తమై సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే రైలును నిలిపివేసి పట్టా విరిగిన ప్రాంతాన్ని గుర్తించారు. మరమ్మతులు చేసిన తర్వాత రైలు బయలు దేరింది. విరిగిన పట్టాను గుర్తించకపోతే పెద్ద ప్రమాదం జరిగేదని అధికారులు చెప్పారు.



# బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా ధూపాల దీపక్ రెడ్డి నియామకం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండల బీజేవైఎం మండల ఉపాధ్యక్షులుగా ధూపాల దీపక్ రెడ్డిని నియమిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ తెలిపారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, నాయకులు చిన్న చలమయ్య, ఆకుల సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 31 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి నిరుపేద ముస్లీం కుటుంబాలను రంజాన్ కిట్లు అందజేయడం అభినందనీయమని జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్‌షరీఫ్ అన్నారు. ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు నాగునాయక్, దైద కిరణ్, డాక్టర్ బాలాజీనాయక్, సోమ శ్రీనివాస్, శోభారాణి, రజిత, స్వాతి ట్రావెల్స్ దయాకర్‌రెడ్డి, హఫీజుద్దీన్, డాక్టర్ వికాస్‌కుమార్, వెంకన్న, సఫీన్యూసాబేగం సహకారంతో 60మంది నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్లు అందజేసినట్లు తెలిపారు. జనయేత్రి ఫౌండేషన్ రెండు తెలుగు ఉభయ రాష్ట్రాలలో కులమతాలకతీతంగా సేవలు చేస్తున్న సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తాజ్‌బాబా,జరీనా, పోగుల సందీప్, షాహీర్, అఖిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ, మార్చి 31 (ప్రభాతవార్త)



అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రచ్చ వెంకటేశ్వర్లు పదవీ సన్మాన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పిఆర్‌టియు సంఘాల నాయకులు పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఎంతో నిబద్ధతతో పనిచేసి గుర్తింపు పొందాడన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఫణికుమార్, నారాయణరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు కిశోర్, రాయికింది సైదులు, యుగేందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రాపోలు పరమేష్, వడ్డేపల్లి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు, తాజా మాజీ సర్పంచ్ మల్లికంటి అనూషరెయిన్‌బాబు, పాఠశాల శాశ్వతదాత, దేవాలయ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను దోచుకున్న దొంగ కేసిఆర్

### ఎమ్మెల్యే మందుల సామెల్

నాగారం, మార్చి31, ప్రభాతవార్త:-

తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసిన దొంగ మాజీ సీఎం కెసిఆర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.ఆదివారం బాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని లూటిచేసి ఏ ముఖ ం పెట్టుకొని తుంగతుర్తికి వచ్చావని ప్రశ్నించారు.పదేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకుని తిని ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపించడం సిగ్గుచేటు అని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేయలేని దద్దమ్మ నేడు రైతుల బాధలు తీరుస్తానంటూ రావడం ఆయన కపట ప్రేమకు నిదర్శనం అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నీ ఏజెంట్ల ద్వారా భూములు కబ్జాలు చేయించి చెట్లు గుట్టలు ఏమి వదలకుండా కబ్జా చేసి ఇసుక దోపిడికి పాల్పడి తెలంగాణను సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం ఎస్సారెస్పీ కాలువలు నిర్మించి నీళ్లు అందించిన ఘనత కాంగ్రెస్



పార్టీకే దక్కుతుందని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పేదలకు ఇండ్లు ఇవ్వడం మరిచి ఫామ్‌హౌస్‌లో నిర్మించుకున్న ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరసింగ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొరపాక సత్యం, వెంకట్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, నర్సింగ్‌గౌడ్, సురేష్,పాశం యాదవరెడ్డి, మహారాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నేతలు

నాగారం,మార్చి31, ప్రభాతవార్త:-

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఎస్ఆర్ఎస్‌పి ఆయకట్టు కింద ఎండిన పంట పోలాలను పరిశీలించేందుకు వెళ్తున్న మాజీ సీఎం కేసీఆర్‌కు నాగారం మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,దోమల బాలమల్లు తరాల ఆంజనేయులు, ఈదుల కిరణ్, చిల్లర చంద్రమౌళి,కన్నెబోయిన మల్లేష్, దేవరకొండ మురళి, పేరాల




యాదగిరి ఎల్లయ్య,సోమయ్య, మల్లేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఎజెండా 2024ని మేనిఫెస్టోలో చేర్చాలి

### -హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:



ప్రజల ఎజెండా 2024ని మేనిఫెస్టోలో పెట్టాలని కోరుతూ ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌లకు ఆక్షన్ ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం ప్రజా ఎజెండా 2024 ప్రతులను అందజేశారు. ప్రజల ఏజెండా 2024ని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు అందజేస్తున్నామని శివలింగం తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని సమగ్రవంతంగా అమలు చేయాలని, డొమెస్టిక్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరచలాని, తదనుగూనంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకురావాలని, పిల్లలు మహిళల సంక్షేమం, అభివృద్ధికి నూతన పాలసీలు రూపొందించాలని, వ్యవసాయ రంగంలో గతంలో మాదిరిగా సబ్సిడీ పథకాలు కొనసాగించాలని, నాణ్యమైన విత్తనాలు ఎరువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. స్థానికంగా నిర్మాణంలో ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య మాట్లాడుతూ.. తప్పకుండా ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు బలరాం, కౌన్సిలర్ నలమాస వెంకటేష్, జిల్లా నాయకులు బర్రె కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. మనుషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు.



## రంజాన్ వస్తువులు అందజేస్తున్న ఇంతియాజ్

### -మేరాజ్ గ్రూప్ సౌజన్యంతో రంజాన్ సరుకులు పంపిణీ

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:




రంజాన్ మాసం సందర్భంగా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిరుపేద ముస్లిం మైనార్టీలకు ఆదివారం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి.ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో 2 లక్షల విలువ చేసే నిత్యావసర సరుకులను పట్టణంలోని ఇస్లాంపూర మసీద్ వద్ద పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సౌజన్యంతో నిరుపేద, ముస్లిం మైనార్టీలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎండి ఇస్తియాక్ అమ్మద్, కార్యదర్శి షానూర్, కోశాధికారి, రషీద్, సహాయ కార్యదర్శి జిలాని, మసీద్ కమిటీ సభ్యులు అసద్ సహాబ్ గౌరీ, గయాజ్, సిరాజ్, ఆదిల్, షకీల్, రెయ్యాన్, మొక్తర్ షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

**మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,**

## ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

ఆత్మకూర్(ఎస్),31మార్చి,ప్రభాతవార్త:



మండల పరధిలోని పాతర్లపహాడ్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ 1996-97 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ క్లాస్‌మేట్ కీర్తిశేషులు అనంతరెడ్డి అకాల మరణానికి గుర్తుగా అందరికీ ఉపయోగపడేలా గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో ఫ్రీజర్ బాక్స్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో కాకి సత్తిరెడ్డి,లింగప్రసాద్,పవన్, శ్రీకాంత్,జానయ్య,ఉపేందర్, గోపాల్,వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన అలుగునూరు విద్యార్థి శ్రీరామ్

నూతన్‌కల్,31మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థి గుండ గాని శ్రీరామ్ నవోదయ ప్రవేశ పరీక్ష రాసి సీటు సంపాదించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య తెలిపారు.నవోదయలో సీటు సంపాదించిన విద్యార్థి శ్రీరామ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలి పా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర మహేందర్,పల్లా సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ

పెన్‌పహాడ్,31మార్చి,ప్రభాతవార్త:



లోక రక్షణ కోసం క్రీస్తు మరణించి లేచాడని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు అన్నారు. మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్‌జెఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ ఆరాధన సంఘం కాపరి గంటేపంగి ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దైవ సందేశాన్ని అందిస్తూ సమస్త మానవాళి కోసం క్రీస్తు ప్రాణ త్యాగం చేసి తిరిగి 3వ దినమున సజీవుడుగా లేచాడని తెలిపారు.అనంతరం దొంగరి సైదులును సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్యరించారు.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విందులు ఏర్పాటు చేసి ఆరగించారు.ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ గంటేపంగి రజిని, ఇమ్మానుయేల్,సంఘ అధ్యక్షులు నన్నేపంగా ఇశ్రాయేలు,సెక్రటరీ మాతంగి రవి, ట్రెజరర్ గుగ్గిళ్ల సతీష్,సంఘ సభ్యులు గుగిళ్ల మత్తుయి,మేకల సమూయేలు యోహాన్,గుగ్గిళ్ల పీటర్, మధుసూదన్,వర్మ, సాంసన్ ,విజయ్,సాగర్,బిట్టు బాస్కర్, దొంగరి సోమేశ్వర్‌రావు, బిట్టు కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఎండిన పంటలను పరిశీలించి రైతుల కన్నీళ్లు తుడిచే ధైర్యం నింపేందుకు క్షేత్రస్థాయి పర్యటన కోసం బయలుదేరిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తుర్కపల్లి మండల కేంద్రంలో నాయకులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, తెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ లింగా శ్రీఖర్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎంపీపీలు భూక్య సుశీల రవీందర్ నాయక్, చిమ్ముల సుధీర్ రెడ్డి,



జెడ్పిటిసిలు తోటకూర అనురాధ బీరయ్య, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాలోలన ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 1 నుంచి 11వ తరగతుల్లో ప్రవేశాలకు సంబంధించిన కేంద్రీయ విద్యాలయ సంఘటన్(కేవీఎస్) షెడ్యూల్ విడుదల చేసింది. ఒకటో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఏప్రిల్ 1 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుంది. అర్హులైన విద్యార్థులు ఏప్రిల్ 15న సాయంత్రం 5 గంటల వరకు అప్లై చేసుకోవచ్చు. ఒకటో తరగతి అడ్మిషన్ పొందాలనుకునే చిన్నారుల వయసు మార్చి 31, 2024 నాటికి 6 సంవత్సరాలు నిండి ఉండాలని, మిగతా తరగతుల అడ్మిషన్‌లకు కూడా వయోపరిమితి నిబంధనలు వర్తిసాయి. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష, రిజర్వేషన్ వంటి అంశాల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా, ఇతర తరగతులకు ఆఫ్‌లైన్ విధానంలో ప్రవేశాలు కల్పిస్తారు. అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లయితే లాటరీ ద్వారా సెలక్ట్ చేస్తారు. అయితే 9వ తరగతిలో ప్రవేశాలకు మాత్రం అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు ఉంటుంది. ఏం సబ్జెక్ట్స్ ఉంటాయి. ఎన్ని మార్కులు అనే దానికి సంబంధించిన వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతిలో సీటు కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత.. తొలి ప్రొవిజినల్ లిస్ట్‌ను ఏప్రిల్ 19న రిలీజ్ చేస్తారు. సీట్లు ఖాళీని బట్టి రెండో ప్రొవిజినల్ జాబితాను ఏప్రిల్ 29న, మూడో ప్రొవిజినల్ జాబితాను మే 8న రిలీజ్ చేయనున్నారు. ఈ మూడు జాబితాల ద్వారా ఒకటో తరగతి అడ్మిషన్‌ల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. కేవీల్లో 2వ తరగతి, ఆ పైతరగతుల్లో (11వ తరగతికి తప్ప) ఖాళీగా ఉండే సీట్ల భర్తీకి ఏప్రిల్ 1 ఉదయం 8 గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. రెండో తరగతికి ఎంపికైన వారి జాబితాను ఏప్రిల్ 15న జాబితాను ప్రకటిస్తారు.

# కుమ్మర్లకున్న ఫెడరేషన్‌ను కార్పొరేసన్‌గా మార్చి నిధులు కేటాయించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

కుమ్మర్లకు గతంలో ఏర్పాటు చేసిన ఫెడరేషన్‌ను ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్‌గా మార్చి పాలక వర్గానికి నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి సంఘం నూతన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయన పాటు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పావణి, జిల్లా అధ్యక్షుడు తాడూరి ఆంజనేయులతో కలిసి పాల్గొని మాట్లాడారు. అనంతరం తుర్కపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జీవిలీకపల్లి శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా దేవరుప్పల బాలయ్య, మండల అధ్యక్షునిగా దేవరుప్పల అయిలయ్య, ఉపాధ్యాకులు ఇంద్రపాల సత్యనారాయణ, అల్లదుర్గం కరుణాకర్, రేణుకుంట భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా నాగాయపల్లి శివరాములు, సహాయ కార్యదర్శి బేతాల బిక్షపతి, కోశాధికారి జాగల్లపురం సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా కొలనుపాక కొండల్, మీడియా కోఆర్డినేటర్ జీవిలీకపల్లి మహేష్‌తో పాటు మండల యూత్ అధ్యక్షులుగా తీగుళ్ల



బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జీవిలీకపల్లి రాజులను నియమించారు. నియోజకవర్గం కన్వీనర్ జీవిలీకపల్లి ఆంజనేయులు, కోకన్వీనర్‌గా దేవరుప్పల మల్లేశ్, మండల కార్యవర్గ సభ్యులను నియమించారు. కుమ్మర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# యువకులకు వాలీబాల్ కిట్టును అందజేసిన బాలు యాదవ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన యువకులకు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ వాలీబాల్ కిట్టును ఆదివారం అందజేశారు. అనంతరం ములకలపల్లి గ్రామానికి చెందిన సందేపల్లి కాశయ్య గ్రామ ఎస్సీ సంఘానికి పెద్దమనిషిగా నియమితులైన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన నరసింహులు, కాశ్రిబోయిన పోశయ్య, కోట నరసింహ, గుండెబోయిన రాజు, గుండెబోయిన మహేష్, మల్లెబోయిన కుమార్, గుండెబోయిన బాలరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# బొందుగులలో బీర్ల ఫౌండేషన్ బియ్యం పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఇటీవల మరణించిన పొన్నేమైనా బాలయ్య(డ్రైవరు) కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం 50 కిలోల సన్న బియ్యం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# విశ్వకర్మ యోజన ట్రైనింగ్ కేంద్రాన్ని సందర్శించిన బూర

## -హ్యాండ్ బుక్స్ పంపిణీ

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త:**



భువనగిరిలో ఆదివారం పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ కేంద్రాన్ని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సందర్శించారు. ట్రైనింగ్‌లో ఉన్నవారికి వారి చేతుల మీదుగా ట్రైనింగ్ హ్యాండ్ బుక్స్‌ని పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ తీసుకొచ్చిన ఈ పథకాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత ట్రైనింగ్ నిర్వాహకులు మంగు శరత్‌బాబు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.

# ఎంపీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ముస్లింలకు మజీద్ మునీర్‌లో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇఫ్టార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మోత్కుపల్లిని కలిసిన చామల

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులును భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపించాలని ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులను కోరారు. ప్రజలకు చామల కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వ్యక్తి కావాలని పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా మోత్కుపల్లి చెప్పారు

# రైస్ మిల్లు నుండి వచ్చే దుమ్ము, ధూళిని అరికట్టాలని రాస్తారోకో



నేరేడుచర్లటౌన్ మార్చి 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని రాఘవేంద్ర రైస్ మిల్లు నుంచి వచ్చే దుమ్ము, ధూళిని అరికట్టాలని కోరుతూ ఆదివారం సమీప గృహస్థులు నేరేడుచర్ల-జాన్‌పహాడ్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మిల్లు నుంచి వచ్చే దుమ్ము, ధూళి, పొగతోపాటు దుర్భరమైన వాసన రావడంతో గృహాలలో ఉండ లేకపోతున్నామని, తెల్లవారేసరికి ఇంటి పరిసరాలు మొత్తం బూడిదతో నిండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలుష్యం వల్ల అనారోగ్యానికి గురువుతున్నామని, గతంలో ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. రోడ్డుపై వెళ్లే వాహనదారుల కళ్లల్లో దుమ్ము, ధూళిపడి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇప్పుడైనా అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, చేపూరి మాల్యాద్రి, ప్రభాకర్‌రెడ్డి, గడ్డం సతీష్‌రెడ్డి, తాడోజు శ్రీనివాసులు, రమణమ్మ, సరిత, ప్రభాకర్‌రెడ్డి, నందిని, మమత, నాగలక్ష్మి,మాస్ లైన్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కమిటి సభ్యులు వాస పల్లయ్య, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్‌తదితరులు న్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ మార్చి 31 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్ ్స క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జాన్‌పహాడ్ రోడ్డునందు బట్టలు కుట్టుకొని జీవనం సాగిస్తున్న నిరుపేదలైన ఎస్‌కె.మైబెల్లి, రాపోలు శంకర్‌లు ప్రధాన వీధిలో ఎండలో ఉండి కుట్టు మిషన్ పని చేస్తున్న వీరిని గుర్తించి ఆదివారం ఎండ నుండి రక్షణ కల్పించడం కోసం గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర మ్రన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్‌రావు, క్లబ్ సభ్యులు కనకయ్య, జగిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా లక్ష కుంకుమార్చన మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 31 ప్రభాతవార్త





స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివా రం కళ్యాణ బ్రహోత్స వాల మూడవరోజు కార్యక్రమాల్లో భాగంగా లక్ష కుంకుమార్చన మహోత్స వం, ఎదుర్కోళ్ల మహోత్స వం, హనుమత్‌వాహన సేవ, తిరుప్పావై అనుసంధానం, యాగశాలలో ద్వారతోరణం, ధ్వజ కుంభారాధనం, వేద ఇతిహాస పురాణ స్తోత్ర దివ్య ప్రభంధ పారాయణములు, మూలమంత్ర హవనములు, నిత్య పూర్ణాహుతి, దిక్పాలకులకు బలిప్రదానం, పంచామృత అభిషేకములు, సహస్రనామ, అర్చనలు, పారాయణములు, దైవనామస మ్మరణ భజనలు, పల్లకీ సేవలుకన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిళస్వామి, రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రావ మోహన్‌రావు అరుణ, శ్రీనివాసరావు అనూరాధ, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు సుజాత, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాల్ దంపతులు, ముడుంబై శ్రీమన్నారాయణాచారు ్యలు, నర్సి ంహాచార్యులు, భట్టర్‌స్వామి, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, శ్రీశ్రీ శ్రీ చిన జీయర్‌స్వామివారి శిష్యబృందం, అనేక మంది వేదపండితులు, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి గ్రామోత్సవాన్ని జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ మార్చి 31 ప్రభాతవార్త



నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకోదండ రామాలయంలో ప్రతిష్టించనున్న విగ్రహాల ఊరేగింపు ఏప్రిల్ 1న సోమవారం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఉదయం 8గం.లకు ప్రారంభమవుతుందని, ఈ ఊరేగింపులో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీకోదండ రామాలయం నిర్మాణ కమిటి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆలయంలో ప్రతిష్టించనున్న శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ జయవిజయ వి గ్రహాల ఊరేగింపు చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 31 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నిక లింగయ్య మరణం తీరనిలోటు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 31 ప్రభాతవార్త



ఎన్నిక లింగయ్య మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని జిల్లా కార్యవర్గ సభ్యులు కంభాల శ్రీనివాస్ అన్నారు. హుజూ ర్‌నగర్‌లోని గోవిం దపురంకు చెందిన సిపిఐ సీనియర్ నాయ ుకులు కామ్రేడ్ ఎన్నిక లింగయ్య (65) అనా రోగ్యంతో మర ణించారు. లింగయ్య భౌతిక కాయంపై అరుణ పతాకాన్ని కపి ్ప పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గసభ్యులు కంభాల శ్రీనివాస్ మాట్లా డుతూ కామ్రేడ్ లింగయ్య హుజూర్ నగర్ ప్రజా పోరా టాలలో చురుకు గా పాల్గొన ేవారని అన్నారు. తెలంగ ాణ మలిదశ ఉద్యమంలో పార్టీ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ హుజూర్‌నగర్ పట్టణఅభివృద్ధి కోసం చేసిన పోరాటాలలో కామ్రేడ్ లింగయ్య ముందు భాగంలో ఉండేవారని వారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రసాద్, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు జడ వెంకన్న, సిపిఐ గోవిందపురం కార్యదర్శి కుడితెట్టి స్వామి, దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు కుడితెట్టి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

నేరేడుచర్లటౌన్ మార్చి 31 ప్రభాతవార్త

ఈస్టర్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఆదివారం మండలంలోని పలు చర్చిలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చి లో పాస్టర్ శ్యామ్ డేవిడ్ మాట్లాడుతూ మానవాళి పాప పరిహారం కోసం యేసుక్రీస్తు శిలువపై బలియాగం చేసి మూడవరోజు తిరిగి లేచిన రోజున ఈస్టర్ పండువగా క్రైస్తవులు జరుపుకుంటారని తెలిపారు. అనంతరం జడ్‌పిటిసి రాపోలు నర్స య్య మాట్లాడుతూ సమస్త మానవాళికి యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పెడలా, సోమయ్య, బాబు, రమేష్, శ్రీనివాస్, నాగయ్య, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో అమనగల్లు జాతర విజయవంతం

వేములపల్లి ప్రభాతవార్త:



కాకతీయరాజుల కాలం నుంచి ప్రసిద్ధిగాంచిన అతిపురాతన దేవాలయం అమనగల్లు శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి దేవాలయం అని దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అనానరు. మార్చి 23 నుంచి 26 వరకు శ్రీ పార్వతిరామలింగేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వరులన నేతృత్వంలో నిర్వహించిన జాతరను పురస్కరించుకొని ఏర్పాటున క్రీడలు, సాంస్కృతిక పోటీలతో పాటు భద్రకాళి బోనాలు స్వామివారి ఊరేగింపు అగ్ని గుండాలు తదితర కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన కమిటీ సభ్యులకు ఆర్గనైజర్లకు చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు సన్మానించి ప్రసంసాపత్రాలను అందజేశారు. అనంతరం అన్ని తనై అందరిని సమన్వయం చేసి లక్షలాది రూపాయలు వెచ్చించి జాతరను విజయవంతంచేసి అమనగల్లు గ్రామకీర్తి ప్రతిష్ఠతలను పెంచిన ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లును గ్రామస్తులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామస్తులు ఐక్యతమత్యంగా ఉండి అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## బిజెపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 31 ప్రభాతవార్త




నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి పార్టీ ప్రకటించిన ఎంపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని హుజూర్‌నగర్ బిజెపి నాయకులు ఆదివారం ఆయననివాసగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. త్వరలో హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయిలో సమావేశం ఏర్పాటుతో అందరినీ కలిసి మాట్లాడతానని ఈ సంద ర్భంగా ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి వారికి తెలిపారు. శానంపూడి సైదిరెడ్డిని కలిసిన వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుందూరు కోటిరెడ్డి, నాయకు లు చింతలపూడి ఉమామహేశ్వరరావు, మాదుగుల లక్ష్మీనారాయణ, రేగళ్ల శ్రీను, వీరారెడ్డి, రామాంజనేయరెడ్డి, సైదులు తదితరులున్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

### - ప్రధానోపాధ్యాయులు ఎల్. బ్రహ్మచారి

తిరుమలగిరి సాగర్, మార్చి 31, ప్రభాతవార్త:




పదో తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని గ్రేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్. బ్రహ్మచారి అన్నారు. శనివారం 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ముగియడంతో వారికి ఆదివారం పాఠశాలలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతి తుది ఫలితాల అనంతరం మంచి నిర్ణయం తీసుకొని ఇంటర్ కోర్సులలో చేరాలని విద్యార్థులకు సూచించారు. ఎంత ఎదిగిన ఉన్న ఊరును క్రమశిక్షణ నేర్పిన గురువును మరువకూడదని అన్నారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు మంచి నడవడికతో తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుక రావాలన్నారు. విద్యార్థులు పదో తరగతి అనంతరం కూడా స్నేహసంబంధాన్ని కొనసాగించాలని సూచించారు. చిన్ననాటి నుంచి సేవా భావాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రపంచ రికార్డు మేజీషన్ రామకృష్ణ చేత మ్యాజిక్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన చేసిన పలు రకాల మ్యాజిక్‌లను విద్యార్థులు తిలకించి ఆనందించారు. అదేవిధంగా విద్యార్థులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. బాలకృష్ణ, ఉపాధ్యాయులు ఎల్ శ్రీనివాసాచారి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, శ్యామ్‌సుందర్, బషీర్, సోని, సరిత, శోభారాణి, మంజుల, మోక్షారాణి, సాయికుమార్, కల్పన లక్ష్మి, జమీల తదితరులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధి ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### -ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

వేములపల్లి ప్రభాతవార్త:



నేటి ఆధునిక ప్రపంచంలో ఎవరో వస్తారు ఏమో ఇస్తారు అనే ఆశ పడకుండా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రంగంలో తమకు తాము ఉపాధి అవకాశం కల్పించుకొని అందరికి ఆదర్శంగా తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థిక అభివృద్ధి సాధించాలని శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రియాన్స్ యాదవ్ జిరాక్స్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండ వెంకన్న యాదవ్, సోమమ్మ, ముండ్ల కళ్యాణ్ యాదవ్, ముండ్ల లింగరాజు యాదవ్, పేర్ల శంకర్, పేర్ల గోపి, మద్దెబోయిన శ్రీనివాస్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి బీజేపీ ప్రభుత్వమే

## -బీఆర్ఎస్‌కు అభ్యర్థులు లేరు

### -కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదు

### -భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

శాలిగౌరారం ప్రభాతవార్త:



కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వమే రానుందని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండల పరిధిలోని మనిమద్దె గ్రామంలో శివాలయం పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి పథకాలు అమలవుతావని, బీసీ బిడ్డ నైనా నాకు మరోకసారి అవకాశం ఇవ్వాలని భువనగిరి ప్రజానీకాన్ని కోరారు. భువనగిరి ప్రజలు నాకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. అనంతరం మనిపెద్ద గ్రామంలో వివిధ పార్టీల నుంచి యువకులు నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జమ్ము రమేష్, బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు అండగా ఉంటాం

### - మాజీ సీఎం కెసిఆర్

తిరుమలగిరి, మార్చి31, ప్రభాతవార్త:-



రైతులకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గంలోని వెలుగుపల్లి గ్రామంలో రైతులు పంటలు ఎండిపోయిన పొలాలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు ఏడుసుంటే ఢిల్లీలో రేవంత్ షికార్లు చేస్తున్నారని అన్నారు. లక్షల ఎకరాల్లో పంట ఎండిన పట్టించుకొని కాంగ్రెస్ సర్కార్ అన్నారు. రైతులకు ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతుల ఉసురు రేవంత్ సర్కార్‌కు తగులుతుందన్నారు. ఎండిన రైతుల పంట పొలాల గురించి సర్కార్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. రైతులు ఆధైర్యపడొద్దు అని అన్నారు. తమది రైతు ప్రభుత్వం అని తమ ప్రభుత్వం హాయంలో రైతులు రాజుగా బతకాలని కాంగ్రెస్ హాయాంలో రైతులకు ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల పంట ఎండిపోయిన రేవంత్ సర్కార్‌కి ఏ మాత్రం పట్టింపు లేకుండా ఉందన్నారు. రైతులు తమ ఎండిపోయిన పంట పొలాలను కెసిఆర్‌కు చూపించారు. ఆయన వెంట శ్రీనివాస్‌గౌడ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బండ ప్రకాష్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, క్యామ మల్లేశం, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, సూర్యాపేట జెడ్పి పర్సన్ గుజ్జ దీపిక తదితరులు ఉన్నారు.

## భర్తను, కొడుకును కోల్పోయిన మహిళకు ఆర్థిక సాయం

శాలిగౌరారం ప్రభాతవార్త:



రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో సంవత్సరంలోపే భర్తను, కొడుకును పోగొట్టుకున్న శాలిగౌరారం ఎస్సీ కాలనీకి చెందిన కొడుకును పోగొట్టుకున్న శాలిగౌరారం ఎస్సీ కాలనీకి చెందిన ఎలిజాల బిక్షమమ్మకు స్థానికులు రూ.16500 ఆర్థిక సాయం చేశారు. ఈ కాలనీకి చెందిన వార్డు మెంబర్ గుండ్ల సురేష్ అనాథ అయిన ఎలిజాల బిక్షమమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని స్థానిక వాట్సాప్ గ్రూపులో పెట్టాడు. వెంటనే స్పందించిన స్థానికులు మానవ సేవయే మాధవ సేవగా భావించి తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం చేయగా మొత్తం రూ.16500 వచ్చాయి. వచ్చిన డబ్బులను బిక్షమమ్మకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల సురేష్, గుండా శంకర్, గంట మహేష్, బందారు రఘు, తమ్మిశెట్టి వెంకటేష్, బందారు శేఖర్, బందారు లింగయ్య, సుంచు ముత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు

సైకాలజిస్ట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత

డాక్టర్ పరికిపండ్ల అశోక్




**మానకొండూర్, ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధి రోహించాలని, చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చని సైకాలజిస్ట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీనివాస్నగర్ గ్రామంలోని కస్తూర్బా బాలకల పాఠశాలలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమన్నారు. శాస్త్రీయ ప్రణాళిక పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించు కోవాలన్నారు. చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైన ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగ పరుచు కోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. తాత్కాలికమైన సమస్యల వల్ల శాశ్వతమైన జీవితానికి చరమాంకం పాడవద్దని, ఆత్మహత్యలకు చేరువ కావద్దని తెలిపారు. జీవితంలో మనం కనే కలలు మరియు లక్ష్యాలకు గల సంబంధాన్ని సోదాహరణంగా వివరించారు. అనంతరం సాఫ్ట్వేర్ ఇంజనీర్ సుంకా చందు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత వివిధ రంగాల్లో ఉన్న కోర్సుల వివరాలు, ఉపాధి అవకాశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం ప్రసన్న, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే నడక నిత్య జీవితంలో భాగం కావాలి

జగిత్యాల జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి పాల్గొని మాట్లాడుతూ వాకర్స్ అందరూ అసోసియేషన్గా ఏర్పడడం అభినంద నీయమని, పట్టణంలో వాకింగ్ చేసే వారి సంఖ్య పెరగాలని అప్పుడే రోగాలు దరిచేరవన్నారు. వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు. అంతకుముందు నూతనంగా, ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొత్త ప్రభాకర్, ఉపాధ్యాక్షుడిగా గాడిపల్లి చంద్రశేఖర్గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సల్ల లక్ష్మణ్, గాలిపల్లి విఠల్, కోశాధికారిగా కమటాల సునీల్, కార్యవర్గ సభ్యులు గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముకునూరి జితేందర్రావు, ఎన్నికల అధికారులు వేణు, విజయ్, మల్లారెడ్డి, నాయకులు తోగిటి గంగాధర్, కోతకొండ అంజయ్య, ప్రసాద్రావు, శ్రీనివాస్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని ఓ వ్యక్తి మృతి..

*తంగళ్ళపల్లి, మార్చి 31, (ప్రభాతవార్త):-*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆటో ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహన దారున్ని మండల కేంద్రంలోని రామాలయం గుడి సమీపంలో గుర్తుతెలియని ఆటో ఢీకొట్టడంతో సిరిసిల్ల పట్టణానికి చెందిన బోడ సురేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు గమనించి క్షతగాత్రుని హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సురేష్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య ఉమా, కుమారుడు శ్రీ హర్షిత్లు ఉన్నారు.

## ఓ గ్రామంలో మహిళా గ్రూప్లో డబ్బులు మాయం, రికవరీ ?

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలోని కొన్ని గ్రామాల్లో మహిళా సంఘాల గ్రూపులకు చెందిన లీడర్లు సదరు సభ్యుల డబ్బులు, లోన్లు, పొదుపు వంటి డబ్బులను గుట్టు చప్పుడు కాకుండా యథేచ్ఛగా వాడుకుంటున్నారు. ఇప్పటికే రెండు గ్రామాల్లో మహిళా సంఘాల డబ్బులు తిన్న విషయం తెలిసిందే. కొన్నింటిని మాత్రం రికవరీ చేయగా, మరో కొంత రికవరీ చేయాల్సి ఉన్నది. రెండు గ్రామాలతో బాటు తాజాగా మరో గ్రామంలో కూడా ఇటీవల సంఘ లీడర్ డబ్బులు వాడుకున్నట్లు బ్యాంకు ద్వారా మహిళా సభ్యులు తెలుసుకున్నారు. వెంటనే ఐకేపీ అధికారులకు ఇట్టి సమాచారం అందించిన తర్వాత వారు రికవరీకి రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. దాదాపు మూడు లక్షల రూపాయల రికవరీ కూడా గుట్టు చప్పుడు కాకుండా పూర్తి చేశారనే గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇలా ఒక్క గ్రూపులో జరిగిన ఈ తతంగం ఇంకా ఇతర గ్రూపుల్లో కూడా ఏమైనా ఉన్నాయో అని మహిళలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. సదరు గ్రామంలో దాదాపు 30వరకు మహిళా సంఘాల గ్రూపులు ఉన్నట్లు తెలిసింది. ఇలా ఒక్కో గ్రామంలో మహిళా సంఘాల్లో జరుగుతున్న ఈ తతంగంపై సంబంధిత శాఖ అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మార్నింగ్ వాక్లో ఎంపి అభ్యర్థి జీవన్రెడ్డి

మహిళలతో చిట్చాట్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మార్నింగ్ వాక్లో చిన్నారులు మహిళలతో చిట్చాట్ చేసిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్రెడ్డి. నిజామాబాద్ పట్టణంలో ఆదివారం ఉదయం సమయంలో జీవన్రెడ్డి ఎన్నికల ప్రచారం. పట్టణంలో పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో వాకర్స్తో మార్నింగ్ వాక్లో పాల్గొన్నారు. మార్నింగ్ వాక్లో చిన్నారులు మహిళలతో చిట్చాట్ చేశారు. యువతతో శేటిల్ క్రికెటర్ ఆడారు, పలు అంశాలపై, విశయాలు తెలుసుకొని, అనేక విషయాలపై చర్చించారు. జీవన్రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధీ లోని అబాది జమ్మికుంటలో ఆదివారం ఎండి. సలీం కు చెందిన అమిర స్విమ్మింగ్ పూల్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, భోగం వెంకటేష్, కసుబోజుల వెంకన్న, ఎండి. జామీర్, ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండల కేంద్రంలో మల్యాల గ్రామానికి చెందిన వెళ్లే రహదారిలో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో గుగులోత్ నాగరాజు అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వేములవాడ నుంచి మానాలకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి కింద పడటంతో గాయాలయ్యాయి. గాయపడ్డ నాగరాజును 108 అంబులెన్స్లో వేములవాడ ఆసుపత్రికి తరలించారు. నాగరాజు తలకు తీవ్ర గాయాలు అయినట్లు 108 సిబ్బంది తెలిపారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ సందర్శించారు.

## తప్పించుకుని పోయిన బాలుడిని తండ్రికి అప్పగించిన సిఐ

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో తప్పించుకుని పోయిన బాలుడిని జమ్మికుంట సిఐ వరగంటి బాలుడిని వెతికి పట్టుకుని తండ్రికి అప్పగించారు. జమ్మికుంట సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఉస్సన్నపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి సంజీవ్ (36) కుమారుడు నాగిరెడ్డి అక్షయ్ కుమార్ (17) వరంగల్ నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బైక్ పై బయలుదేరి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి వచ్చి బండి ఆపి తండ్రి వాటర్ బాటిల్ తెచ్చే లోగా తండ్రికి చెప్పకుండా అక్కడి నుండి బాలుడు కనిపించకుండా ఏటో వెళ్ళిపోయాడు. తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ రవికి తెలుపగా వెంటనే సిఐ క్రైం టీం ను అప్రమత్తం చేసి పంపించగా రాత్రి 7.30 గంటలకు బాబు దొరికాడని, తప్పిపోయిన 17 సంవత్సరాల బాబును వెతికి తండ్రికి అప్పగించారు.



## డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఆంజనేయులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఇసుకల ఆంజనేయులు ఎన్నికైనట్లు ఆదివారం తెలిపారు. మానకొండూర్ కేంద్రంలో యువజన సంఘ అంధ్వర్యంలో సమావేశం నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం నూతనంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామశాఖ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా కొండ్ర సురేష్, ఉపాధ్యక్షుడిగా పోగుల మహేందర్, గంజి శ్రీనివాస్, కార్యదర్శి ఆరెల్లి సుమన్, పల్లం సంతోష్, కుమార్, రమాగిరి రాజు, కవిత నియమించినట్లు తెలిపారు. మా నియమకానికి సహకరించిన గ్రామదళిత సంఘం నాయకులకు కృతజ్ఞతలు ఆంజనేయులు, సురేష్ తెలిపారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య

*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

ముస్తాబాద్కు చెందిన గొర్రె లలిత (50) అనే మహిళ ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ఐ కే. శేఖర్ రెడ్డి తెలిపారు. మానసిక సమస్యలతో బాధ పడుతున్న ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె భర్త గొర్రె కిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కే. శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

**370 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**జిల్లాలో 5లక్షల మె ట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం**
**ఒక కోటి గోనె సంచులు సిద్ధం**
**క్వింటా ఏగ్రేడ్‌కు రూ.2203/-లు, సాధారణ రూ.2183/-లు**
**కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్ హరిచందన**

నల్గొండ అర్బన్, ప్రభాతవార్త: యాసంగి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది.కోతలు ప్రారంభమైన సందర్భంగా ఇప్పటికే కాంటాలు, టార్ఫలిను, తేమశాతం కొలిచే యంత్రాలను సమకూర్చుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అధికారులు సూచిస్తున్నారు. వానకాలం మాదిరిగానే డిమాండ్ మేరకు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు.ఏప్రిల్ ఒకటవ తేది నుండి ప్రతి మండలాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే విధంగా అధికారులు ఆదేశాలు జారి చేశారు.జిల్లా వ్యాప్తంగా 33 మండలాల్లో ఏర్పాటు చేసిన 370 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ఈ సీజన్‌లో మొత్తం 5లక్షల 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించే లక్ష్యానికి ప్రణాళికలు రూపొందించారు.పౌర సరఫరాల సంస్థ,వ్యవసాయశాఖ,రైస్ మిల్లర్స్,మార్కెటింగ్‌శాఖ,డిఆర్‌డిఏ,సహకార శాఖలు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు.ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో ధాన్యం సేకరణకు దిశా నిర్దేశం చేశారు.యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు,రైతు సంఘాల నాయకులు, రైస్ మిల్లర్లు అధికారుల దృష్టికి తీసుకవచ్చే సమస్యలను పరిష్కరించి ధాన్యం కొనుగోలును పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సమావేశంలో ఆదేశాలు జారి చేశారు. సీజన్‌లో ధాన్యం కొనుగోలు కోసం రాష్ట్రంలో మొదటి మొదటగా నల్గొండ మండలం ఆర్జాల బావిలో కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రారంభించారు.ఇప్పటికే తిప్పర్తి, కనగల్, కట్టంగూర్, చిట్యాల, కేతపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లయి అధికారులు ప్రారంభించారు.



### 370 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు :

జిల్లాలోని 33మండలాల్లో మొత్తం 370 దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.గత ఏడాది కంటే ఈ సారి 24 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఎక్కువగా ఏర్పాటు చేసింది. అన్నికేంద్రాల్లో గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచారు.అన్ని మౌలిక వసతులను అధికారులు 370 కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మండల స్థాయి అధికారులను ఎప్పటికప్పుడు పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. ధాన్యం కొనుగోలుకు 175 ఐకేపి కేంద్రాలను ఏర్పాటు చేయగా,180 పిఏసిఎస్ కేంద్రాలు, 15ఎఫ్‌పివోలను ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేశారు.

### 5లక్షల5000మెట్రిక్ టన్నుల లక్ష్యం :

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 5లక్షల 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని జిల్లా యంత్రాంగం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.జూన్‌లోగానే నిర్దేశిత ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నందున కేంద్రాల వద్ద ప్రజా ప్రతినిధుల ఫోటోలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా అధికారులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

### మద్దతు ధర పెంపు :

వరి మద్దతు ధరను ప్రభుత్వం ఈసారి పెంచింది.గ్రేడ్-ఏ రకం ధాన్యం క్వింటాల్‌కు గతేడాదితో పొలిస్తే ఈ ఏఆడి రూ.2203/-లు చెల్లించాలని నిర్ణయించారు.సాధారణ రకం ధాన్యానికి ఈ ఏడాది రూ.2183/-కు పెంచారు.భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) నిబంధనల మేరకు ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు రైతులకు సూచిస్తున్నారు.వడ్లను తూర్పారబట్టి, నిబంధనల మేరకు తేమ 17శాతం ఉండేలా అరబెట్టి తీసుకొస్తే మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

### ఒక కోటి గోనె సంచులు సిద్ధం :

ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.ఐదు లక్షల 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కోసం ఒక కోటి గన్నీ బ్యాగులను సిద్ధం చేశారు. ధాన్యం తూకానికి అవసరమైన ఎలక్ట్రానిక్ యంత్రాలు, ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు ఇతర సామాగ్రి అవసరమైనన్ని అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.సేకరించిన ధాన్యాన్ని జిల్లాలోని మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను సమకూర్చేందుకు చర్యలు చేపట్టారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గత సీజన్లతో పోలిస్తే ఈ సీజన్‌లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారుతుండటంతో కొనుగోలు కేంద్రాల్లో అదనంగా టార్పాలిన్లు నిల్వ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో శరవేగంగా ధాన్యం కొనుగోలుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### ధాన్యం కొనుగోలుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశాం : వి.వెంకటేశ్వర్లు - జిల్లా పౌరసరఫరాలఅధికారి

జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం.రాష్ట్రంలోనే తొలిసారి నల్గొండ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు నల్గొండ మండలంలోని అర్జాలబావిలో తొలివిడతగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ హరిచందన దాసరి ప్రారంభించారు. కేంద్రాల్లో ఖచ్చితంగా మంచినీరు,వేసవి దృష్ట్యా నీడ కోసం పందిర్లు,టెంట్లు,కరెంటు సదుపాయం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.వయస్సు మిగిలిన వారిని కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువసేపు ఉండకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతుల ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,దళారులను ఆశ్రయించవద్దని సూచించారు.

## యాదాద్రి నరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు








**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి పోటెత్తిన భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్వామివారి నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ కట్ట సత్యనారాయణ స్వామి వ్రత మండపం స్వామివారి క్యూలైన్‌లలో భక్తులు కిక్కిరిసిపోయారు. కొండపైన ఆలయ ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా స్వామివారి సర్వదర్శనానికి సుమారు మూడు గంటల సమయం పండుతుండగా ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పడుతున్నట్టుగా భక్తులు తెలిపారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా యాదాద్రి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## వాహన తనిఖీల్లో..రూ.1.55లక్షల నగదు పట్టివేత



**మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ టూటౌన్ పరిధిలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వద్ద అదివారం వాహన తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి రూ.1.55లక్షల నగదు పట్టుబడినట్లు టూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు. ఎస్ఐ కృష్ణయ్య సమక్షంలో సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అదారాలు లేనందున సీజ్ చేసి ట్రెజరీకి పంపించడం జరిగిందన్నారు. వారి వెంట ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

## వీధి కుక్కల దాడిలో జింకలు మరణించడం బాధాకరం



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్ర సమీపంలో ఆంజనేయ అభయ అరణ్యం జింకల పార్కు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన పార్క్‌లో వీధి కుక్కల దాడిలో జింకలు మరణించడం బాధాకరమని భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ అన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ అధికారులపై కటిన చర్యలు తీసుకోవాలని, మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి యాదవ్, ఉపాధ్యక్షులు బందరపు మల్లేష్ గౌడ్, చిత్తార్ల కృష్ణ గౌడ్, దొమ్మట ప్రభాకర్, కర్రే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.